

**అమ్మాయిలే చేశారు!** 2 లో..


APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | ఆదివారం | 16 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 76 | పేజీలు : 12 | వెల : 5/-




## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

- బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు
- అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
- కుల రాజకీయాలను తిరస్కరించింది
- సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

**నర్మదా :**

వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్ దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు

మిగతా 2వ పేజీలో..

## 19న పీఎం కిసాన్ నిధుల విడుదల

- 11కోట్ల రైతు కుటుంబాలకు లబ్ధి
- కేంద్ర మంత్రి చౌహాన్ వెల్లడి



2 లో..



## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

- బీఆర్‌ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి
- మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్- నీలగిరివార్త :**

విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు. గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో

మిగతా 2వ పేజీలో..

# ఉపఎన్నిక ఫలితమేమిటి?

- గెలుపోటములకు సామ, దాన, భేద, దండోపాయాలు
- ఇల్లలుకగానే పండుగ కాదనే అభిప్రాయాలు
- హామీల అమలుపై కాంగ్రెస్‌పై మరింత ఒత్తిడి
- గత ఫలితాలను పరిశీలిస్తే చిత్ర విచిత్ర శైలి

పోటాపోటీగా ప్రచారం జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గెలిచింది. గెలుపు అనంతరం సహజంగానే కాంగ్రెస్ పార్టీ సంబరాల్లో మునిగిపోగా, ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీలో నిరాశ అలుముకొంది. ఎన్నికల్లో గెలుపోటములు సహజం. ఏదేమైనా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలకు ఒక సందేశాన్ని ఇచ్చాయి. భవిష్యత్‌లో రాష్ట్రంలో ఏ పార్టీ ఎలాంటి పాత్ర పోషించాలో స్పష్టత ఇచ్చాయి.



**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపుతో కాంగ్రెస్‌కు రాష్ట్రంలో ఇక తిరుగులేదనే వాతావరణం లేదు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ చతికిలపడాల్సిన అవసరం లేదు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం రాష్ట్రంలో జరిగిన పలు ఉప ఎన్నికల్లో గెలిచిన పార్టీ తర్వాత ఎలాంటి ఫలితాలు సాధించిందో పరిశీలిస్తే ఆసక్తికరమైన అంశాలు వెలుగుచూశాయి.

### ఇల్లలుకగానే పండుగ కాదు!

తెలంగాణలో ఉప ఎన్నికల్లో గెలిచిన పార్టీ తర్వాత జరిగిన సాధారణ ఎన్నికల్లో పరాజయం పొందినట్టు మెజార్టీ ఫలితాల్లో స్పష్టమైంది. ఉప ఎన్నికల తీరును గమనిస్తే గతంలో కేసీఆర్ సర్కార్, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒకే బాటలో ప్రయాణిస్తున్నట్టే ఉంది. ఉప ఎన్నికల్లో గెలవగానే పూర్తి ప్రజామోదం లభించనట్టు కాదని గత ఉప ఎన్నికలు, తర్వాత జరిగిన జనరల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థమవుతోంది. ఇల్లు అలుక గానే పండుగా కాదు అనే సామెత గతంలో బీఆర్ఎస్ కు, ఇప్పుడు కాంగ్రెస్ కు వర్తిస్తుంది.

### హామీల అమలుపై ప్రభుత్వంపై ఒత్తిడి

జూబ్లీహిల్స్ లో గెలిచినంత మాత్రాన ఆరు గ్యారెంటీలను అసంపూర్తిగా అమలు చేసినా ప్రజలు గెలిపించారని కాంగ్రెస్ భావిస్తే పప్పులో కాలేసినట్టే. మహిళలకు నెలకు రూ.2500 పంపిణీ, పెంచుతామన్న చేయూత పింఛన్లు, ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12000 వంటి హామీలు అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెరగడం ఖాయం. గతంలో కేసీఆర్ కూడా ఉప ఎన్నికల్లో ఇచ్చిన పలు హామీలను పూర్తిగా అమలు చేయలేకపోవడంతో అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పొందినట్టు చరిత్రే చెబుతుంది.

### సామ, దాన, భేద, దండోపాయాలు

ఉప ఎన్నికల్లో గెలుపోటములకు పలు కారణాలుంటాయి. అధికారంలో ఉండే పార్టీకి సామ, దాన, భేద, దండోపాయాలను ఉపయోగించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇదే సందర్భంలో అధికార పార్టీ అత్యుత్సాహం ప్రదర్శిస్తే కొన్ని సార్లు ఫలితం పూర్తిగా తిరగబడిన దాఖలాలున్నాయి. తెలంగాణలో జూబ్లీహిల్స్ కంటే ముందు జరిగిన ఎనిమిది ఉప ఎన్నికల్లోనూ ఇలాంటి పరిణామాలతోనే ఫలితాలు వెలువడ్డాయి. 6 సార్లు అధికార పార్టీ గెలవగా, రెండు సార్లు ప్రతిపక్షం గెలిచింది. అధికారంలో

మిగతా 2వ పేజీలో..



## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

- లొంగిపోయిన కీలక నేత ఆజాద్

**హైదరాబాద్- నీలగిరివార్త :**

మావోయిస్టు పార్టీకి తెలంగాణలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ కీలక నేత, భద్రాద్రి కొత్తగూడెం ఏరియా కమిటీ కార్యదర్శి ఆజాద్ అలియాస్ సాంబయ్య పోలీసుల ఎదుట

మిగతా 2వ పేజీలో..



## హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్
- సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్

తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా బెట్టింగ్ సైట్ తెరచుకుంది.

2 లో..

# ఒవైసీ కాళ్లు మొక్కి, బండితో కుమ్మక్కై..

- జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ బలం లేదు
- నవీన్ యాదవ్ హవానే ఎక్కువ నడిచింది
- గెలిచింది రేవంత్ కాదు.. నవీన్ యాదవ్
- బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి పలు సర్వేల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ బలం కంటే నవీన్ యాదవ్ ప్రాబల్యం ఎక్కువని తేలిందని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకే బలం ఉంటే అజారుద్దీన్‌కు తిరిగి టిక్కెట్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గతంలో మజ్లిస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన నవీన్ యాదవ్‌కు టిక్కెట్ ఇవ్వడం ద్వారా, మీకు గెలుస్తామనే విశ్వాసం లేదని స్పష్టమవుతోందని అన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా బీజేపీకి చెందిన గణేశ్‌ను తీసుకువచ్చి టిక్కెట్ ఇచ్చారని, కానీ గద్దర్ కుమార్తెకు మాత్రం టిక్కెట్ ఇవ్వలేదని విమర్శించారు. సొంత పార్టీలో ఉన్నవారిని విస్మరిస్తూ బీజేపీ, మజ్లిస్ పార్టీల నుంచి వచ్చిన వారికి టిక్కెట్ ఇచ్చారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి గెలవలేదని, నవీన్ యాదవ్ గెలిచారని ఆయన అన్నారు. తాను అమలు చేసిన పథకాల వల్లే గెలిచానని



రేవంత్ రెడ్డి భావిస్తే అది పొరపాటు అని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల

మిగతా 2వ పేజీలో..

# 3 రోజుల్లో రూ.13 లక్షల కోట్లు!

- విశాఖ సదస్సు అంచనాలకు మించి రాబడులు
- 16.31 లక్షల ఉద్యోగాల కల్పనకు అవకాశం
- సిఎం చంద్రబాబు సమక్షంలోనే ఒప్పందాలు
- విజయవంతంగా ముగిసిన సీఐఐ సదస్సు



**అమరావతి :**

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో విశాఖ సాగర తీరం సరికొత్త చరిత్రను లిఖించింది. రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన 30వ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి అద్భుత విజయం సాధించింది. రాష్ట్రానికి పెట్టుబడుల సునామీని తీసుకొచ్చింది. మూడు రోజుల పాటు జరిగిన సదస్సులో ఏకంగా రూ.13,25,716 కోట్ల విలువైన పెట్టుబడులపై ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 16,31,188 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.వాస్తవానికి ఈ సదస్సును రెండు రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం మొదట భావించింది. సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేసింది. అయితే, పారిశ్రామికవేత్తల

మిగతా 2వ పేజీలో..



## ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

- పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం
- మొత్తం 9మంది మృత్యువాత

**శ్రీనగర్ :**

జమ్మూకశ్మీర్ ఫరీదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం తొమ్మండుగురు మృతి చెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు సంఘటన

మిగతా 2వ పేజీలో..

# 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

- 2030 నాటికి రాష్ట్రాన్ని ఆ దిశగా తీర్చిదిద్దుతాం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

గచ్చిబౌలి ఐఎస్బీలో సమ్మిట్‌ను కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌బీ, ముంజాల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ కలిసి నిర్వహించిన 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వేగవంతమైన మార్పులను తెలంగాణ తనకు అనుకూలంగా మార్చుకునే దిశగా పనిచేస్తుందన్నారు. ప్రపంచంలో గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం




ప్రపంచం భారత్ వైపు చూస్తోందని, ఇది తెలంగాణకు పెద్ద అవకాశమని అన్నారు. గతేడాది దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5 లక్షల కోట్లను దాటడం, రక్షణ ఎగుమతులు 12 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ శక్తిని సూచిస్తోందని వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా

మిగతా 2వ పేజీలో..



## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్ర

- హరీష్ రావు పార్టీకి మోసం చేస్తున్నాడు
- మరో బాంబు పేల్చిన కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి

మిగతా 2వ పేజీలో..

# బిహార్ బీజేపీలో తీవ్ర కలకలం

**పార్టీ నుంచి కేంద్ర మాజీమంత్రి సహా ముగ్గురు సస్పెండ్**

**పాట్నా :**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన తర్వాతి రోజే.. బీజేపీ సంచలన నిర్ణయం తీసుకుంది. బిహార్ ఎన్నికల సమయంలో.. బీజేపీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ముగ్గురు సీనియర్ నేతలను సస్పెండ్ చేయడం ఆ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర అలజడి రేపింది. ఇక సస్పెన్షన్ వేటు పడిన ముగ్గురిలో కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నేత ఆర్‌కే సింగ్ కూడా ఉండటం గమనార్హం. ఆర్‌కే సింగ్‌తోపాటు.. ఎమ్మెల్సీ అశోక్ అగర్వాల్, కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్‌లపై వేటు పడింది. ఇక బిహార్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయ ఇంఛార్జ్ అరవింద్ శర్మ ఈ



ముగ్గురు నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పార్టీకి నష్టం కలిగించినందుకు గాను.. వారిని ఎందుకు బహిష్కరించకూడదో వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశాలు జారీ చేశారు. ఆరా నియోజకవర్గం నుంచి గెలిచిన మాజీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ఆర్‌కే సింగ్ .. 2024

మిగతా 2వ పేజీలో..

## 19న పీఎం కిసాన్ నిధుల విడుదల

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం కింద 21వ విడత నిధులను ఈ నెల 19న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఓ ప్రకటనలో తెలిపారు. అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2019 ఫిబ్రవరి 24న పీఎం-కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏటా మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతోంది. ఇప్పటివరకు 20 విడతల్లో దేశవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రైతు కుటుంబాలకు రూ.3.70 లక్షల కోట్లకు పైగా నిధులను పంపిణీ చేసినట్లు కేంద్రం వెల్లడించింది.

## రాహుల్ గాంధీని కలిసిన సీఎం బృందం

**హైదరాబాద్- నీలగిరివార్త :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌కు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్‌సైట్ హ్యాకింగ్‌పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు.

## బిహార్ బీజేపీలో తీవ్ర కలకలం

మొదటిపేజీ తరువాయి..

లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటి నుంచి బీజేపీ నాయకత్వంపై, బిహార్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఇక మరీ ముఖ్యంగా బిహార్ బీజేపీలో కీలక నేత, బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి టార్గెట్‌గా విమర్శలు గుప్పించారు. ఎన్నికల వ్యూహకర్త, జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ చేసిన అవినీతి ఆరోపణలకు తోడు.. ఆర్‌కే సింగ్ కూడా సామ్రాట్ చౌదరిపై తీవ్ర విమర్శలు చేయడంతో ఈ చర్యలు తీసుకున్నారు. సామ్రాట్ చౌదరి, బిహార్ బీజేపీ చీఫ్ దిలీప్ జైస్వాల్‌ను.. హత్య నిందితులు అంటూ ఆర్‌కే సింగ్ అభివర్ణించడం తీవ్రదుమారానికి కారణం అయింది. ఇలాంటి నాయకులకు ఓటు వేయడం కంటే.. నీళ్లలో మునిగి చావడం మంచిదని బిహార్ ఎన్నికలకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా సామ్రాట్ చౌదరి.. చదువుకున్న చదువుపై వచ్చిన అనుమానాలను నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్ర

మొదటిపేజీ తరువాయి..

రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్వీట్ పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా.. మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు.

## ఒవైసీ కాళ్లు మొక్కి, బండితో కుమ్మక్కై..

మొదటిపేజీ తరువాయి..

అధికారంలో ఉందని, గెలుపోటములు సహజమని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాను కూడా బెదిరింపులకు గురిచేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కొడంగల్‌లో ఓడిపోయారని, ఆయన గతంలో ఎంపీగా గెలిచిన మల్కాజ్‌గిరిలో ఎందరు కార్పొరేటర్లను గెలిపించారని ప్రశ్నించారు. ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ కాళ్లు మొక్కి, బండి సంజయ్‌తో కుమ్మక్కై మజ్లిస్ ఓట్లతో పాటు బీజేపీ ఓట్లను బదిలీ చేసుకోవడం ద్వారా గెలిచారని ఆయన విమర్శించారు.

## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

మొదటిపేజీ తరువాయి..

తీర్చిదిద్దే లక్ష్యంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం కీలక భాగం కానుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కి పైగా అంతర్జాతీయ, జాతీయ ఏరోస్పేస్ డిఫెన్స్ కంపెనీలు, 1,500కి పైగా ఎంఎస్ఎంఈలు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి తీసుకెళ్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023%-%24లో రూ.15,900 కోట్లుగా ఉండగా, 2024%-%25లో తొలి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల విజయాన్ని చూపిస్తోందని మంత్రి చెప్పారు. ఆదిభట్లలో టాటా, సాఫ్రాన్ రూ.425 కోట్ల విలువైన యంత్రాంగం ఇటీవల ప్రారంభమైందని, త్వరలోనే జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ రూ.800 కోట్లతో యూఏవీ తయారీ కేంద్రం, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ రూ.500 కోట్లతో డిఫెన్స్ ఫెసిలిటీ కూడా ప్రారంభంకానున్నాయని వెల్లడించారు. ఇంకా పలువురు దిగ్గజ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయని మంత్రి తెలిపారు.

# రెచ్చిపోయిన అమ్మాయిలు..

**జలంధర్ :** దేశంలో అమ్మాయిల భద్రతకే కాదు. ఇక మీదట అబ్బాయిల భద్రత కూడా పెనుసవాల్‌గా మారిందని చెప్పుకోవచ్చు. మనం డైలీ అమ్మాయిలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న ఘటనలు వార్తలలో ఉంటున్నాయి. కాంధులు పసిపాపనుంచి పండు ముసలి వరకు ఏ ఒక్కర్ని వదలడంలేదు. మొత్తంగా ఇటవల ఇంటి నుంచి బైటకు వెళ్లిన వారు తిరిగి ఇంటికి వచ్చే వరకు కూడా పెద్ద టెన్షన్ గా మారింది. ఈ క్రమంలో ప్రతిరోజు కూడా మహిళలు, అమ్మాయిలపై అఘాయిత్యాలు వార్తలలో ఉంటున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన, ఎన్ని కఠిన చర్యలు తీసుకున్న కూడా కామంధులు మారడంలేదు. అయితే.. ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. ఇప్పటివరకు అమ్మాయిలపై అత్యాచారాలు వార్తలలో నిలిచాయి. ఇక తాజాగా.. అబ్బాయిల్ని .. అమ్మాయిల్ని అత్యాచారం చేసిన ఘటన పంజాబ్ లోని జలంధర్ లో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ప్రస్తుతం దేశంలో సంచలనంగా మారింది. పంజాబ్ లోని జలంధర్ లో




షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇటీవల నలుగురు యువతులు తప్పతాగి రాత్రి పూట ఒక టీనేజ్ అబ్బాయిని కారులో ఎక్కించుకుని అత్యాచారం చేశారు. రాత్రంతా కారులో తిప్పుతూ అతనిపై అత్యాచారం చేశారు. ఆ తర్వాత అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాక.. నగర శివార్లలో పొదలోకి తీసుకెళ్లి అతనిపై అత్యాచారంకు పాల్పడ్డారు. ఆ తర్వాత అతడిని వదిలేసి పారిపోయారు. మరుసటి రోజు అతను పోలీసుల దగ్గరకు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన, ఎన్ని కఠిన చర్యలు తీసుకున్న కూడా కామంధులు మారడంలేదు. అయితే.. ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. ఇప్పటి వరకు అమ్మాయిలపై అత్యాచారాలు వార్తలలో నిలిచాయి. ఇక తాజాగా.. అబ్బాయిల్ని .. అమ్మాయిల్ని అత్యాచారం చేసిన ఘటన పంజాబ్ లోని జలంధర్ లో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ప్రస్తుతం దేశంలో సంచలనంగా మారింది. పంజాబ్‌లోని జలంధర్‌లో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇటీవల నలుగురు యువతులు తప్పతాగి రాత్రిపూట ఒక టీనేజ్ అబ్బాయిని కారులో ఎక్కించుకుని అత్యాచారం చేశారు. రాత్రంతా కారులో తిప్పుతూ అతనిపై అత్యాచారం చేశారు. ఆ తర్వాత అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాక.. నగర శివార్లలో పొద్దలోకి తీసుకెళ్లి అతనిపై అత్యాచారంకు పాల్పడ్డారు. ఆ తర్వాత అతడిని వదిలేసి పారిపోయారు. మరుసటి రోజు అతను పోలీసుల దగ్గరకు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

మొదటిపేజీ తరువాయి..

గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీళ్లెనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన



సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

మొదటిపేజీ తరువాయి..

ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి,



కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## 3 రోజుల్లో రూ.13 లక్షల కోట్లు!

మొదటిపేజీ తరువాయి..

నుంచి అనూహ్య స్పందన రావడంతో సదస్సును మరో రోజు పొడిగించాల్సి వచ్చింది. పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ సంస్థలు భారీగా తరలిరావడంతో అంచనాలను మించి ఏకంగా 30 శాతం అధికంగా, అంటే రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ప్రభుత్వ వర్గాల్లోనూ కొత్త ఉత్సాహాన్ని నింపింది.కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. క్రమం తప్పకుండా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశాలు నిర్వహిస్తూ పరిశ్రమలకు శరవేగంగా అనుమతులు మంజూరు చేశారు. దీనికి కొనసాగింపుగా, రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి స్వయంగా సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలను సదస్సుకు ఆహ్వానించారు. ఈ కృషి ఫలించి భాగస్వామ్య సదస్సు రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేసింది.మూడు రోజుల పాటు జరిగిన ఈ పెట్టుబడుల మేళాలో సింహభాగం ఒప్పందాలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే జరగడం విశేషం. మొత్తం 123 ఎంఓయూల ద్వారా రూ.7,63,210 కోట్ల పెట్టుబడులు సీఎం సమక్షంలోనే ఖరారయ్యాయి.

## ఉప ఎన్నిక ఫలితమేమిటి?

మొదటిపేజీ తరువాయి..

పార్టీ ఉప ఎన్నికలను ప్రతిష్టగా తీసుకొని పెద్ద ఎత్తున మంత్రులను ఇతర ప్రజా ప్రతినిధులను క్షేత్రస్థాయిలో దింపడంతో పాటు పలు హామిలిచ్చి గెలిచే అవకాశాలుంటాయి.

### గత ఫలితాల విశ్లేషణలు పరిశీలిస్తే..

సాధారణ ఎన్నికల్లో పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. ప్రజాప్రతినిధులకు ఎవరి నియోజకవర్గం వారికే ప్రాధాన్యతవుతుంది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికల్లో పెట్టినంత ప్రత్యేక దృష్టి సాధారణ ఎన్నికల్లో పెట్టడం సాధ్యం కాదని గత ఎన్నికల ఫలితాలే నిరూపిస్తున్నాయి. పాలేరు నియోజకవర్గానికి 2016లో జరిగిన ఉప ఎన్నికల్లో మంత్రి హోదాలో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన తుమ్మల నాగేశ్వరరావు 26 శాతం ఓట్ల తేడాతో కాంగ్రెస్పై గెలిచి, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో 3 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయారు. నారాయణఖేడ్ సిట్టింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే పి.కిష్టారెడ్డి మృతితో 2016లో జరిగిన ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన మహేంద్ రెడ్డి 34.63 శతాం ఓట్ల తేడాతో గెలిచారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరు నగర్ నుండి గెలిచిన ఉత్తమ్ కుమార్ రెడ్డి 2019లో నల్లగొండ ఎంపీగా గెలవడంతో ఎమ్మెల్యే పదవికి రావడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇక్కడ 2019లో జరిగిన ఉప ఎన్నికల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి పద్మావతి రెడ్డి కాంగ్రెస్ తరఫున పోటీ చేయగా అధికార బీఆర్ఎస్ అభ్యర్థి సైది రెడ్డి చేతిలో 21.65 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సైదిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతిలో 20.85 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2020లో దుబ్బాక ఉప ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేసిన రఘునందన్ రావు కేవలం 0.65 శాతం ఓట్ల తేడాతో గెలిచినా, 2023 సాధరణ ఎన్నికల్లో బీఆర్ఎస్ చేతిలో 30.62 శాతం ఓట్లతో ఓడిపోయారు. ఈటల రాజేందర్ బీఆర్ఎస్ కు రాజీనామా చేసి బీజేపీలో చేరడంతో 2021లో జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ తరఫున ఈటల రాజేందర్ 11.58 శాతం ఓట్ల తేడాతో బీఆర్ఎస్పై గెలిచి, 2023 సాధరణ ఎన్నికల్లో బీఆర్ఎస్ చేతిలో 8.06 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2021 నాగార్జున సాగర్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున నోముల భగత్ 9.88 శాతం ఓట్ల తేడాతో గెలిచి, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో 27.64 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామ చేసి బీజేపీలో చేరడంతో 2022లో జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలచింది. బీజేపీ తరఫున పోటీ చేసిన రాజగోపాల్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతిలో 4.57 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయారు.

రాజగోపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ లో చేరి 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిపై 17.38 శాతం ఓట్ల తేడాతో గెలిచారు. 2025 జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 12.7 శాతం ఓట్ల తేడాతో గెలిచారు. హుజూరునగర్, హుజూరాబాద్, మునుగోడులో మారిన రాజకీయ కారణాల నేపథ్యంలో ఉప ఎన్నికలు జరగ్గా, పాలేరు, నారాయణఖేడ్, దుబ్బాక, నాగార్జున సాగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో సిట్టింగ్ అభ్యర్థుల మరణంతో ఉప ఎన్నికలు జరిగాయి. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ గెలిచింది. ఇక్కడ 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత 13.88 శాతం ఓట్లతో బీజేపీ అభ్యర్థి శ్రీగణేష్పై గెలిచిన అనంతరం మూడు నెలల వ్యవధిలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో 2024లో లోక్ సభ ఎన్నికలతో పాటు ఈ అసెంబ్లీ సెగ్మెంట్ కు కూడా ఉప ఎన్నికలు జరిగాయి. 2023లో ఇక్కడ బీజేపీ నుండి పోటీ చేసి ఓడిపోయిన శ్రీగణేష్ కాంగ్రెస్ లో తరఫున బరిలోకి దిగి 2024 ఉప ఎన్నికల్లో 10.06 శాతం ఓట్ల తేడాతో బీజేపీపై గెలిచారు. 2023లో గెలిచిన బీఆర్ఎస్ మూడో స్థానానికే పరిమితమైంది.

## మావోయిస్టులకు ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

లొంగిపోయినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయనతో పాటు మరికొంతమంది కేడర్ కూడా జనజీవన స్రవంతిలో కలిసినట్లు సమాచారం. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మావోయిస్టులకు ఓ పిలుపునిచ్చారు. చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పౌర సమాజంలో కలిసి పోవాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలోనే ఆజాద్ లొంగుబాటు నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విషయాన్ని పోలీసులు ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన సాంబయ్య, 1995లో అజ్ఞాతంలోకి వెళ్లారు. గతంలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కూడా పనిచేశారు. ఆయన తలపై ప్రభుత్వం రూ. 20 లక్షల రివార్డును ప్రకటించింది. ఆజాద్ లొంగుబాటుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది.

## ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

మొదటిపేజీ తరువాయి..

స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన పోలీసులు.. 360 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించారు. అలాగే పలు ఆయుధాలు కూడా బయటపడడంతో అన్నింటినీ స్వాధీనం చేసుకుని, నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి పేలుడు పదార్థాల నుంచి నమూనాలను సేకరిస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు దాటికి మృతదేహాల విడిభాగాలు. సుమారు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో మొత్తం 24 మంది పోలీసులు, ముగ్గురు స్థానికులు గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
ఆదివారం
16.11.2025

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

## - శ్రీ చైతన్య పాఠశాల లో ఘనంగా

## బాలల దినోత్సవం వేడుకలు

**తాండూరు,నవంబర్15 నీలగిరివార్త:**

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు అన్నారు. శనివారం ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని అన్నారు. మన దేశ మొట్టమొదటి ప్రధానమంత్రిని పండిత్ జవహర్లాల్ నెహ్రూ అన్నారు.ఆయన మన దేశ పురోగతికి పునాదులు వేసిన మహనీయులు గొప్ప విద్యావేత్త, మానవతావాది అని ప్రధానమంత్రి గొప్పతనాన్ని గురించి , ఆయనకున్న దేశభక్తి గురించి విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు.బాల బాలికలు బాగా చదువుకుంటే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.బాలల చదువు - భవితకు వెలుగు అని నినదీస్తూ, నేడు యావత్ భారతదేశం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు దేశం లో ఉన్న బాల బాలికలు ఉత్సాహంగా మన దేశ మొదటి ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం ఇందులో భాగంగా అనేక రకాల ఆటల పోటీలు, వ్యాసరచన, చిత్రలేఖనం నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుకుంటూ ఎంతో ఘనంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీన్ ప్రభాకర్ రావు, సి బ్యాచ్ ఇన్చార్జి శివశంకర్, ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ,ప్రైమరీ ఇన్చార్జి వరలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ అనిత రెడ్డి, కార్యక్రమ వ్యాఖ్యాత విజయ్ వెస్లీ , ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




బాలల దినోత్సవం లో విద్యార్థులతో ఉపాధ్యాయులు

# చెంగోముల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా

## బాలల దినోత్సవం ఘనంగా జరిపారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెంగోముల లలో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఈ కాలంలో చిన్నారి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యాశాఖ మంత్రిగా ఆర్జెడిగా కలెక్టర్గా డీఈవోగా డిప్యూటీ డిఇఓ గా ఎంఈఓ గా. ప్రధానోపాధ్యాయులుగా ఉపాధ్యాయులుగా బాలల దినోత్సవం సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి బాలల దినోత్సవం నాడు ఎంతో ఆనందంగా అలరించారు ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీరాముడు శ్రీకృష్ణుడు బాల్యంలోనే గొప్ప కార్యాలు చేశారనివారిని ఆదర్శంగా తీసుకొని జ్ఞానం మరియు మంచి ప్రవర్తన ద్వారా మంచి సమాజాన్ని తయారు అవుతుంది అని తెలిపారు ఈకార్యక్రమంలో విద్యార్థులే పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొంది.



# ఈనెల 25న వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్

## 500 మంది విద్యార్థిని, విద్యార్థులతో భారీ ఎత్తున సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ ర్యాలీ

**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 15) :**

హయత్ నగర్ వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాల 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఈనెల 22వ తేదీ సాయంత్రం 6 గంటలకు సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని కళాశాల యాజమాన్యం తెలిపారు. దీనిలో భాగంగా కళాశాల విద్యార్థిని, విద్యార్థులు 500 మందితో వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాల నుండి హయత్ నగర్ వరకు సిల్వర్ జూబ్లీ అవేర్నెస్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్,వర్డ్ అండ్ డీడ్ సీఈవో ఎబినేజర్ థామస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సునీత వినయ్, స్వరూప్ కుమార్, అనీ ప్రియదర్శిని, వెంకటరమణ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారిని మర్యాద అపూర్వకంగా కలిసిన

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ తారిఖ్ అన్సారిని శనివారం జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా ,డీసీపీ అంకిత్ కుమార్ కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో మైనారిటీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల పురోగతి, ప్రయోజనాలు, అలాగే భవిష్యత్ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. మైనారిటీ విద్య, ఉపాధి సదుపాయాలు, నిధుల విడుదల, పారదర్శక అమలు వంటి అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. జిల్లాలో అమలవుతున్న పోస్ట్ మెట్రిక్ స్కాలర్శిప్స్ , సి.ఎం. ఓవర్ సిస్ పథకాలు తీరు, మైనారిటీ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూట్ లలో అమలు అవుతున్న కామన్ మెనూ డైట్ , ఇతర వసతులు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కుట్టు మిషన్ల లబ్దిదారుల ఎంపిక, గ్రాండ్ ఎయిడ్ కింద అభివృద్ధి పనులు అభివృద్ధి పనులను సమర్ధవంతంగా అమలు చేయడంపై కలెక్టర్ డా., సత్య శారదను ఆయన అభినదించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మైనారిటీ సంక్షేమ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడంలో కీలకంగా నిలుస్తుందని కమిషన్ ఛైర్మన్ తెలిపారు. మైనారిటీల అభివృద్ధికి వారి హక్కుల పరిరక్షణల, తన శాయ శక్తులా కృషి చేస్తానని తెలిపారు.ఈ సమావేశములో



తెలంగాణా మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్, జిల్లా రెవిన్యూ ఆధికారి విజయలక్ష్మి, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నగరంలోని పదోవ తరగతి విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా చేయూత

## 528 మంది విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజు చెల్లింపు.పేద విద్యార్థులకు గంట రవికుమార్ ఫౌండేషన్ అండ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గంట రవికుమార్ స్థాపించిన ఫౌండేషన్ ద్వారా వరంగల్ నగరంలోని 14 ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి 528 మంది విద్యార్థులకు అండగా నిలుస్తూ, పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు జి ఆర్ కె ఫౌండేషన్ ముందుకు వచ్చింది. ఈమేరకు వరంగల్ నగరంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే సుమారు 528 మంది టెన్త్క్లాస్ విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లిస్తూ ఫౌండేషన్ నుంచి చెక్కులను అందించినట్టు తెలిపారు.ఈ సందర్భంగా జి ఆర్ కె ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ తమవంతు సాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని గంట రవికుమార్ ఆకాంక్షించారని, చదవుకు పేదరికం అడ్డుకారాదని, నిరుపేద విద్యార్థుల్ని ఆదుకునేందుకు తనవంతు సహకారం చేస్తానని, జి ఆర్ కె ఫౌండేషన్ కూడా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. వరంగల్ నగరం లోని పాఠశాలల టెన్త్ విద్యార్థుల ఫీజు చెల్లించేందుకు సంబంధిత చెక్కులను పాఠశాలల హెచ్ఎం లకు అందించినట్టు



తెలిపారు.అదేవిధంగా డిసెంబర్ 1వ తేదీ నుండి 8, 9, 10వ తరగతులు చదివే పేద ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత ట్యూషన్ కి శ్రీకారం చుట్టారని జి ఆర్ కే ఫౌండేషన్ సభ్యులు వెల్లడించారు.ఈ కారక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహమ్మద్ రఫీ, కందుకూరి విజయ్ కుమార్, సామల శ్రీనివాస్, కాళీ రాజు, పొడాల సురేష్, పోశాల సతీష్ , శరత్, శివ, సందీప్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి

## డివిజన్ పరిధిలోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత యజ్ఞంకు పిలుపు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని 40వ డివిజన్ లో పరిశుభ్రత, పచ్చదనం పెంపు లక్ష్యంగా 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఇచ్చిన పిలుపు మేరకు, శనివారం కరీమాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'స్వచ్ఛత పాఠశాల' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.?డివిజన్ పరిసరాలలో ప్రభుత్వ కార్యాలయాలలో పరిశుభ్రత కోసం శ్రమదానం చేయాలని కార్పొరేటర్ మరుపల్ల రవి పిలుపునిచ్చారు.ఈ పిలుపులో భాగంగా ఆయనే స్వయంగా ముందుండి ఈరోజు పాఠశాల ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛత కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు.?ఈ శ్రమదానంలో భాగంగా, కార్పొరేటర్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా శుభ్రం చేసి, పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ, "ప్రభుత్వ సంస్థలలో, పాఠశాలల్లో పరిశుభ్రతను పాటించడం కేవలం సిబ్బంది బాధ్యత కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. ఈ శ్రమదానం ద్వారా పాఠశాల పరిసరాలు శుభ్రంగా, హరితంగా మారాయి. ఇలాంటి సామూహిక ప్రయత్నాలు ప్రజల్లో సాఫల్య భావనను, సామాజిక బాధ్యతను పెంచుతాయి," అని తెలిపారు.?భవిష్యత్తులో కూడా డివిజన్ పరిధిలో ఇలాంటి స్వచ్ఛత కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు ఆయన ప్రకటించారు.?కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ?పాఠశాల ఆఫ్ చైర్మన్ పద్మ ?పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. మాధవి ?ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్ ?ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాఠశాల బోధనేతర సిబ్బంది, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, మున్సిపల్ పారిశుద్ధ సిబ్బంది పాల్గొని ?కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందనీ కార్పొరేటర్ తెలిపారు.



# శ్రీ బాల నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక చివరి శనివారం సందర్భంగా

## వైభవంగా ప్రత్యేక పూజలు సామూహిక సత్యనారాయణ వ్రతం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం ఆఖరి శనివారం ఏకాదశి సందర్భంగా ఉదయం 6-00 గంటలకు సుప్రభాతం 7-00 స్వామివారికి అభిషేకం 11-00 గంటలకు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు సుమారు 150 జంటలు పాల్గొన్నారు సాయంత్రం 5-30 గంటలకు శ్రీమద్ భగవద్గీత పారాయణం (18 అధ్యాయాలు) రాత్రి 8-00 గోష్ఠి ప్రసాద వితరణ ప్రతి శనివారం ఉదయం సుప్రభాతం నుండి రాత్రి ఆలయం మూసే వరకు భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం వితరణ శ్రీ శ్రీనివాస పద్మావతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయు చున్నారు. ఆలయం లో కార్తీక ఆఖరి శనివారం సందర్భముగా అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరైనారు. ఈనాటి సేవలో ఆలయ అర్చకులు, సిబ్బంది ఆలయం లోని సేవా సమితుల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ ఈఓ కిషన్ రావు, చైర్మన్ పరాశరం శ్రీనివాస చారి గ వెల్లడించారు





నీలగిరివార్త
సంపాదకీయం

# రాహుల్ రాజకీయ అపరిపక్వత

బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పులో విపక్షం పట్ల విముఖత ప్రతిబింబించింది. అధికార కూటమికి 202 సీట్లు లభించడం అన్నది లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ప్రతిపక్ష కూటమి మహాగఠ్ బంధన్‌కు కేవలం 35 సీట్లు మాత్రమే లభించం ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీక రించినా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. ప్రక్రియ మొత్తం తప్పుగా సాగిందన్నారు. బిహార్ ఎన్నికల వార్తలు, ఎన్నికల పరిణామాల విశ్లేషణలు, కథనాలు నివేదించడంలో మీడియా ఎప్పటికప్పుడు వివరిస్తున్నా రాహుల్ మాత్రం మాయలో న ఉంచి బయటపడడం లేదు. కులాభిమానాల ప్రాతిపదికన ప్రజలు ఓటు వేస్తారనడానికి లేదు. నితీశ్ కుమార్‌కు నష్టదాయకమయ్యేలా ప్రభుత్వ వ్యతిరేకత కనిపించలేదు. జన్ సురాజ్ నాయకుడు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నాలు కూడా ఫలించలేదు. అయితే ఓటర్లు ఆయన్ను కొత్తగా రంగంలోకి వచ్చిన నాయకుడు గా మాత్రమే పరిగణించారు. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజల విషయాలను ప్రస్తావించడంలో కరాహుల్ విఫలం అయ్యారు. ఇరవై సంవత్సరాల నితీశ్ కుమార్ ప్రభుత్వ పాలనను కూడా గుర్తు చేసుకున్నారు. అయితే అనేక రంగాలలో నితీశ్ పాలనా తీరును కూడా ప్రజలు గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బిహారీలు ఓటు వేసిన తీరుతెన్నులకు ఎవరూ సహేతుకమైన వివరణ ఇవ్వలేకపోతున్నారు. బిహార్ ప్రజలను ఒక ప్రత్యామ్నాయ దార్శనికతతో ఉత్తేజితులను చేయడంలోను, మార్పునకై ఒక ప్రగాఢ ఆకాంక్షను వారి మనసుల్లో నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ఓటర్లను పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చేలా కార్యకర్తలను పురిగొల్పకపోతే ప్రయోజనమేముంది. బిహార్‌లో భారతీయ జనతాపార్టీకి, జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి అటువంటి సంస్థాగత దన్ను ఉన్నదని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తిరుగులేని రీతిలో రుజువు చేశాయి. ఎన్నికలు సమీపించిన తరుణంలో బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇకపోతే హామీలు కూడా బాగా పనిచేశాయి. రూ.10వేల నగదు బదిలీ ఓటర్లకు లంచంగా ఇవ్వడమే, సందేహం లేదు. అధికార కూటమి అనేక హామీలు ఇచ్చింది. కొత్త ప్రభుత్వం ఆ వాగ్దానాలు అన్నిటినీ నెరవేరుస్తుందా? చూడాలి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మహిళలు, అత్యంత వెనుకబడిన వర్గాల ఓట్లు పెద్ద ఎత్తున పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో పురుషులతో (62.8) పోలిస్తే ఓటేసిన మహిళల శాతం (71.6) దాదాపు 9 శాతం ఎక్కువ. ఏవీటిలో ఎక్కువ శాతం ఎన్డీయే కూటమి అభ్యర్థులకే పడ్డాయి. ముఖ్యంగా.. ఎన్నికలకు ముందు ఆగస్టు 29న నితీశ్ సర్కారు ప్రకటించిన 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను గేమ్ చేంజర్‌గా చెప్పొచ్చు. ఆ పథకం కింద.. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు వ్యాపారం చేసుకోవడానికి సీడ్‌మనీ కింద రూ.10 వేలు చొప్పున పంపిణీ చేశారు. 1.4 కోట్ల మంది బిహారీ మహిళలకు ఈ సొమ్ము సరిగ్గా ఎన్నికలకు ముందు అందింది. అలాగే.. బాలికలకు ఉచిత విద్య, సైకిళ్లు, యూనిఫారాల వంటి పథకాలు, వితంతు పింఛన్ల పెంపు వంటి పథకాలతో మహిళల ఓట్లు పెద్ద ఎత్తున ఎన్డీయేకిపడ్డాయి. ముస్లింలు, యాదవుల(ఎంవై) ఓట్లపై కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి గట్టిగా నమ్మకం పెట్టుకుంటే.. వారికి దీటుగా ఎన్డీయే కూటమి మహిళలు-ఈబీసీలు మంత్రాన్ని పఠించింది. బీజేపీ ఒకవైపు సంప్రదాయ అగ్రకులాలవారి ఓట్లపై దృష్టి సారించగా.. జేడీయూ కుర్మీలు, ఈబీసీల ఓట్లపై దృష్టి సారించిందిమరోవైపు.. కూటమిలోని లోక్‌జనశక్తి, రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందుస్థానీ అవామ్ మోర్చా పార్టీలు దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లను రాబట్టడంలో కీలకపాత్ర పోషించాయి. సీమాంచల్ ప్రాంతంలో ముస్లింల ఓట్లు అత్యధికంగా మజ్లిస్ పార్టీకే పడ్డాయి. ముస్లిం ఓట్లలో చీలిక.. మహాగఠ్‌బంధన్ కు బలమైన పట్టున్న ప్రాంతాల్లో కూడా ఓటమికి కారణమైంది. ఆర్జేడీకి కోర్ ఓట్ బ్యాంకు అయిన యాదవుల ఓట్లు సైతం ఈసారి చీలి.. కొందరు ఎన్డీయేవైపు మొగ్గుచూపినట్టు సమాచారం. తొలగని జంగిల్‌రాజ్ భయం: బిహార్ ఓటర్లలో చాలామందికి.. ఒకప్పటి జంగిల్ రాజ్ భయం ఇంకా తొలగిపోలేదు. బిహారీలనగానే ఇతరప్రాంతాల్లో ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి ఉండేదని.. నితీశ్ పాలనతో ఆ మరక పోయి, బిహార్‌ను గౌరవంగా చూస్తున్నారనే భావన చాలా మంది బిహారీల్లో ఉంది. ఎప్పటిలాగానే ఈసారి కూడా బిహార్‌లో మోదీ మ్యాజిక్ కొనసాగింది. ఆయన సభలు, సంక్షేమ పథకాలు.. తటస్థంగా ఉన్న ఓటర్లను ఎన్డీయే వైపు సంఘటితం చేయడంలో కీలకపాత్ర పోషించాయి. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 13 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పట్నాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. చొరబాటుదారులకు ఆర్జేడీ- కారగ్రెస్ మద్దతు ఉందని.. ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దోచుకుతిన్నాయని, ఆటవిక పాలన కొనసాగించాయని పదేపదే గుర్తుచేశారు.

## వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షుల సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి గోపాటి సురేందర్రావు జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్ భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మండలంలోని బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి గోపాటి సురేందర్రావు జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హుజురాబాద్ లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి వేములవాడ రూరల్ మండలంలోని జిల్లా మరియు మండల పదాధికారులు శక్తి కేంద్రం ప్రముఖ్ ప్రబారీలు అన్ని గ్రామాల అధ్యక్షులు ముఖ్య నాయకులు హాజరు కావాల్సిందిగా కోరారు. అదేవిధంగా 18న సర్దార్ వల్లభాయ్ 150 వ జయంతి సందర్భంగా సిరిసిల్ల కేంద్రంలో నిర్వహిస్తున్న ర్యాలీలో పాల్గొనాలని ఈ యొక్క ర్యాలీకి కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా వస్తున్నందున ప్రతీ కార్యకర్త తప్పనిసరిగా హాజరుకావాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ప్రధాన కార్యదర్శిలు తోట శేఖర్ వనపర్తి పరశు రాములు ఉపాధ్యక్షులు గుంటి వంశీకృష్ణ లింగంపల్లి కొండయ్య శక్తి కేంద్రం ప్రముఖ్ ఉప్పుల గౌతమ్ బూత్ అధ్యక్షులు కల్లెడ్ల నరేష్ లింగంపల్లి రాజు నల్ల వెంకట్రెడ్డి మారం కరుణాకర్ రెడ్డి జంగం నరేష్ రోండ్ల మహేష్ సీనియర్ నాయకులు కటారి తిరుపతి సామోజి గౌతమ్ నాయకులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి రైతులకు అండగా ఎమ్మెల్యే - మదన్ మోహన్

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**



ఎల్లారెడ్డి నియోజకవర్గం రైతులు వరి కొనుగోలు కేంద్రాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ గారు స్వయంగా జిల్లా కోఆపరేటివ్ అధికారి (డీఎస్ఓ)తో మాట్లాడారు. వరి తూకం సమయంలో 2 కిలోల తరుగును అదనంగా తీసుకోవడం రైతులకు నష్టం జరుగుతుంది అని రైతులు ఎమ్మెల్యే గారు చెప్పినట్లు అన్నారు. తక్కువ తరుగు తీసేటట్టు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవలి వరదల కారణంగా ధాన్యం లో వచ్చినరంగు మార్పులపై రైతుల పట్ల సానుభూతి చూపుతూ అలాంటి వరి ధాన్యాన్ని తిరస్కరించకుండా రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా లారీలు, వాహనాలు తగినన్ని అందుబాటులో ఉంచి వరి త్వరగా రవాణా అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ,రైతులు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ ప్రతి సమస్యలో నేనే మీతో ఉంటాను. మీకు అన్యాయం జరగనివ్వను అని రైతులకు భరోసా ఇచ్చారు.

## భీమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ, అధికారులు పర్యవేక్షణ

### ఆలయ ఈఓ రమాదేవి పట్టణ సీఐ వీర ప్రసాద్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం ముగుస్తున్న సందర్భంగా భారీగా భక్తులు తరలి వస్తున్నారు భక్తుల రద్దీ పెరగడంతో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పలు చర్యలు చేపట్టారు ఆలయ ఈవో రమాదేవి పట్టణ సీఐ వీర ప్రసాద్ కలిసి ఆలయ పరిసర ప్రాంతాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కోడె క్యూలైన్, ఉచిత దర్శనం, రూ.300 ప్రత్యేక దర్శనం లడ్డు కౌంటర్ ప్రోటోకాల్ ఆఫీస్ వంటి ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అనే విషయంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపారు పర్యవేక్షణ కార్యక్రమంలో ఎస్సై ఎల్లా గౌడ్ డిఈ. రఘునందన్ ఏఈ.ఓ శ్రావణ్ కుమార్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 141 స్థానాల్లో పోటీచేసి 25 సీట్లే గెలిచిన లాలూ పార్టీ

**సీమాంచల్,నీలగిరివార్త ప్రతినిధి**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల వైచిత్రం గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈసారి సీట్ల రేసులో ఏకైక అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. కానీ ఓట్ల రేసులో నంబర్ 1 స్థానంలో ప్రతిపక్ష ఆర్‌జేడీ నిలవడం గమనార్హం. అత్యధికంగా 89 సీట్లను సాధించిన బీజేపీకి 20.8 శాతం ఓట్లే పడగా, 25 సీట్లకు పరిమితమైన ఆర్‌జేడీకి ఏకంగా 23 శాతం ఓట్లు పడ్డాయి. 2020 ఎన్నికల్లోనూ దాదాపు ఇంతే శాతం ఓట్లను లాలూ పార్టీ పొందింది. ఓట్ల శాతం చెక్కుచెదరనప్పటికీ, సీట్ల సంఖ్య భారీగా తగ్గిపోవడం అనేది ఆర్‌జేడీకి ఆందోళన కలిగించే అంశం. మొత్తం మీద బిహార్ అధికార పీఠం కోసం జరిగిన పోరులో మరోసారి లాలూ-తేజస్విలను దురదృష్టమే వెంటాడింది. విపక్ష మహా ఘట్బంధన్ కూటమికి పెద్ద దిక్కు ఆర్‌జేడీ. ఈసారి ఆ పార్టీ 143 సీట్లలో పోటీ చేయగా, 25 సీట్లనే గెలుచుకోగలిగింది. రాష్ట్రంలో 23 శాతం ఓట్లను ఆర్‌జేడీ పొందింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ 144 స్థానాల్లో పోటీచేసి, 75 సీట్లను కైవసం చేసుకుంది. ఆనాడు ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన ఆర్‌జేడీకి 23.11 శాతం ఓట్లు పడ్డాయి. ఈ లెక్కన గత ఎన్నికల కంటే ఈసారి లాలూ పార్టీకి ఓట్లు కొంతమేర తగ్గాయి. అయినప్పటికీ ఓట్ల వాటాలో నంబర్ 1 స్థానంలోనే నిలవడం విశేషం. ఓట్ల వాటా పెద్దగా చెక్కు చెదరనప్పటికీ, సీట్ల సంఖ్య 75 నుంచి 25కు తగ్గిపోవడం అనే అంశం ఆర్‌జేడీ వర్గాలను తీవ్ర నిరాశకు గురిచేసింది. 2010 అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ పార్టీకి ఇంతకంటే దారుణంగా 22 సీట్లే వచ్చాయి. మళ్లీ ఈసారి అంతటి కనిష్ఠ స్థాయికి సీట్లు తగ్గిపోవడం లాలూ-తేజస్విలను షాక్‌లోకి నెట్టేసింది.

## రోడ్డు వేయాలంటూ ప్రజల ఆగ్రహం

- జేసిబితో రోడ్డును తవ్వేసిన వైనం
- ?ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ హామీతో శాంతించిన కాలనీ వాసులు

**తాండూరు,నవంబర్15 నీలగిరివార్త:**

పాడైన రోడ్డు వేయాలంటూ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేశారు. జేసిబితో రోడ్డును తవ్వేసి నిరసనకు దిగారు. తాండూరు పట్టణంలోని 7వ వార్డు నెంబర్ రాయల్ కాంట సమీపంలో రోడ్డు పాడై ఎడ్లు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు శనివారం ఆందోళన చేపట్టారు. రాయల్ కాంట నుంచి మసీదు లోపలికి వెళ్లే మార్గంలో రోడ్డు చాలా ఏళ్లుగా అధ్వాన్నంగా మారిన ఎవరు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు జేసిబి తో రోడ్డును తవ్వేసి నిరసన చేపట్టారు. పాడైన రోడ్డును వేయకుండా పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు తవ్వి మధ్యలో బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. వెంటనే కొత్త రోడ్డును వేయాలంటూ డిమాండ్ చేశారు. స్థానిక నాయకులు అక్కడికి చేరుకుని విషయం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ కమిషనర్ యాదగిరి అక్కడికి చేరుకుని నెలరోజుల్లో రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో స్థానికులు శాంతించి ఆందోళన విరమించారు.



రోడ్డు కోసం ఆందోళన చేస్తున్న కాలనీ వాసులు

## హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో లిజిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో

### బిర్సా ముండా 150వ జయంతి సందర్బంగా నివాళులు అర్పించిన. హనుమకొండ బిజెపి జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి.

**వరంగల్ బీరు నీలగిరి వార్త.**

జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ బిర్సా ముండా ఆదివాసీ సమాజ హక్కుల కోసం పోరాడిన మహావీరుడు. ఆయన ఆశయాలు, ఆయన త్యాగస్ఫూర్తి మనందరికీ శాశ్వత ప్రేరణ. సమాజంలో చివరి వ్యక్తి అభివృద్ధి చెందే వరకూ బిర్సా ముండా ఆలోచనలు మనకు మార్గదర్శకం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోర్చా రాష్ట్ర నాయకులు నాను నాయక్ , మోర్చా జిల్లా అధ్యక్షులు సంద్ర మధు , జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు అరణ్య రెడ్డి , జిల్లా కౌన్సిల్ సభ్యులు నాసం కరుణ , డివిజన్ అధ్యక్షులు ఆడేపు రాజు , ఉడుతల మురళి , జితేందర్ , రఘుపతి గారు, కస్తూరి నవీన్ ఇతర డివిజన్ నాయకులు పాల్గొన్నారు.




## పాడి రైతుకు ఆర్థిక సాయం అందజేత

### సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన కూస రామిరెడ్డి అనే రైతు పాడి గేదలు కరెంట్ షాక్ తో చనిపోగా రైతుకు భరోసాగా సెస్ సంస్థ ద్వారా 80000 రూపాయల చెక్కును సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అందజేశారు సెస్ సంస్థ రైతులకు అన్ని విధాల సహకరిస్తుందని ఆపద సమయంలో రైతులకు మరియు విద్యుత్ వినియోదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నామని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు ఇది సహకార సంస్థ అని దీనిని కాపాడుకునే బాధ్యత వినియోగదారులు అందరికీ ఉందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో విద్యుత్ గ్రామ ప్రతినిధులు అమరం భాస్కర్ రెడ్డి, చెంచు రాంరెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,లైన్మెన్ రాములు సిబ్బంది సురేష్,గ్రామ పెద్దలు గోగు ప్రతాపరెడ్డి దొంతరవేణి శ్రీనివాస్,నల్ల గోవర్ధన్,కదిరే శ్రీనివాస్ వెంగలి తిరుపతి,గొర్రె శ్రీనివాస్ శీతల మోహన్ లు పాల్గొన్నారు



## కలెక్టర్‌కు ఘన సన్మానం

### పిఎసిఎస్ చైర్మన్ నర్సింలు.

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

కలెక్టర్ ఎల్లారెడ్డి మున్సిపాలిటీలోని గండిమసానిపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు సహకార సంఘం అధ్యక్షుడు (ప్యాక్స్ చైర్మన్) ఏగుల నర్సింలు ఆధ్వర్యంలో అపూర్వ గౌరవాన్ని అందించారు. సందర్శనకు వచ్చిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను ఏగుల నర్సింలు శాలువాతో సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కలెక్టర్‌కి స్వాగతం పలికారు.రైతుల సమస్యలను, ధాన్యం కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకునేందుకు కలెక్టర్ ఈ కేంద్రాన్ని సందర్శించారు.



# నేడు గాజులరామారం డివిజన్ పద్మశాలి సంఘం కుల బంధువుల సమావేశం

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

గాజులరామారం డివిజన్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 16వ తారీఖున ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు గాజులరామారం డివిజన్లోని మల్లారెడ్డి నగర్ ఫేస్ 1 రోడ్ నెంబర్ 5 లో గల కస్తూరి బాలరాజు సగృహం నందు పద్మశాలి కుల బాంధవుల రెండవ సమావేశం జరగుతున్నదని ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలనీ సంఘం నాయకులు కోరారు. పద్మశాలి సంఘం ఐక్యత, అభివృద్ధి కొరకు ఈసమావేశం జరుగుతుంది అని తెలిపారు.గనుక ఈ యొక్క కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ గాజులరామారం పద్మశాలి కులబంధువులు పార్టీలకు అతీతంగా హాజరు కావలన్నారు. మీరు హాజరు అవడంతో పాటు మీకు తెలిసిన కుల బంధువులకు కూడా సమాచారం అందించి వారిని కూడా మీ వెంట తీసుకొని రావాల్సిందిగా వారు మనవిచేశారు. ఇప్పటివరకు తెలిసి తెలియక జరిగినా మంచి చెడుని అన్ని వదిలేసి గాజులరామారం డివిజన్ పద్మశాలి సంఘ ఏర్పాటులో మీ వంతు కృషిని జత కలిపి ముందుకి నడవాలని నడిపించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాం.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:



కత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ లో పిల్లలు మరియు యువకులు ఖాళీ సమయాల్లో ఆటలు ఆడుకునేందుకై నూతనంగా ఏర్పాటు చేసిన ఇండోర్ క్రికెట్ ప్రాక్టీస్ నెట్ కోర్ట్ ను నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొని కాలనీ వాసులతో కలిసి ప్రారభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ ప్రెసిడెంట్ ఎం ఎస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రావు, కమిటీ సభ్యులు ఫణి రాజు, సురేష్ రెడ్డి, కాలనీ వాసులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు..

# ఊడ్చిన చెత్త లోనే.... కాలిన శవమై..

**కుత్బుల్లాపూర్ లో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికుడి అనుమానాస్పద మృతి**

**కుత్బుల్లాపూర్ సర్కిల్లో ఘటన**

**శవ భాగాలను కుక్కలు పీక్కొని తిన్న వైనం**

**తరచూ మూర్ఛ వస్తుందని తెలిపిన సహచరులు**

**మరణం సహజమేనా..? లేక ఇతర కారణాలా...?**

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:





ప్రజల ఆరోగ్యం, పర్యావరణం కోసం శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి మరోసారి హృదయ విదారకంగా మారింది. పారిశుద్ధ్య విధులు నిర్వహించే జిహెచ్ఎంసి ఔట్ సోర్సింగ్ కార్మికుడు పాముల ఆంజనేయులు మృతిచెందిన ఘటన కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్లో వెలుగు చూసి కలకలం రేపింది. ఈ ఘటన కుత్బుల్లాపూర్ గ్రామం నుంచి జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న నర్సరీ సమీపంలో చోటు చేసుకుంది. ముఖ్యంగా చెత్తలో కాలిన శవాన్ని కుక్కలు పీక్కొని తిన్నట్లు గుర్తించడంతో సహచరులు, స్థానికులను కలచి వేసింది.

### ఉదయం హాజరు... మధ్యాహ్నం విధుల ముగింపు...

సాధారణంగా శుక్రవారం ఉదయం విధులకు హాజరైన ఆంజనేయులు హాజరును సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ (ఎస్ఎఫ్ఎ) నమోదు చేసుకున్నాడు. అలాగే మధ్యాహ్నం 2 గంటలకు విధులు ముగిసిన అనంతరం కూడా ఎస్ఎఫ్ఎ హాజరు నమోదు చేసుకోవాలి. కానీ... ఎస్ఎఫ్ఎ విధులు ముగిసిన అనంతరం హాజరూ నమోదు చేసుకోలేదు.

### తరచూ మూర్ఛ వస్తోందని సహచరుల సమాచారం...

ఆంజనేయులకు గత కొన్ని రోజులుగా తరచూ మూర్ఛ వచ్చే సమస్య ఉంటుందని కొందరు సహచరులు తెలిపారు. విధులు నిర్వహిస్తున్న పలు సందర్భాలలో మూర్ఛ వచ్చి పడిపోయి అనంతరం కొద్దిసేపటికి యధావిధిగా విధులు నిర్వహించేవాడని వారు తెలిపారు. విధుల్లో భాగంగా చెత్తను వేయడానికి వెళ్లి కాలుతున్న చెత్తలో మూర్ఛ వచ్చి పడిపోయి చనిపోయాడా..? లేక ఏవైనా ఇతర కారణాలు ఉన్నాయా...? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### శనివారం ఉదయం దారుణ నిజం...

శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆంజనేయులు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. వారు సమాచారం ఇవ్వడంతో సహచరులు శనివారం ఉదయం వెతకగా, నర్సరీ పక్కన చెత్తలో కాలిన శవంగా పడి ఉన్న ఆయనను గుర్తించారు. అప్పటికే శవ భాగాలను కుక్కలు పీక్కొని తిన్నట్లు గుర్తించిన దృశ్యాన్ని చూసిన సహచరులు, స్థానికులు తీవ్ర వేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అతడి మరణం సహజమేనా? లేక ఇతర కారణాల వలన జరిగిందా? అన్న అనుమానాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన కుత్బుల్లాపూర్ ప్రాంతంలో కలకలం రేపగా, పారిశుద్ధ్య కార్మికుల భద్రత, ఆరోగ్య పరీక్షలు, వర్క్ మానిటరింగ్ వ్యవస్థపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎస్ఎఫ్ఎల నిర్లక్ష్యం, అత్యల్ప సదుపాయాలతో ప్రజల కోసం కష్టపడే పారిశుద్ధ్య కార్మికుల భద్రతపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

### శనివారం ఉదయం దారుణ నిజం...

శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆంజనేయులు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. వారు సమాచారం ఇవ్వడంతో సహచరులు శనివారం ఉదయం వెతకగా, నర్సరీ పక్కన చెత్తలో కాలిన శవంగా పడి ఉన్న ఆయనను గుర్తించారు. అప్పటికే శవ భాగాలను కుక్కలు పీక్కొని తిన్నట్లు గుర్తించిన దృశ్యాన్ని చూసిన సహచరులు, స్థానికులు తీవ్ర వేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అతడి మరణం సహజమేనా? లేక ఇతర కారణాల వలన జరిగిందా? అన్న అనుమానాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన కుత్బుల్లాపూర్ ప్రాంతంలో కలకలం రేపగా, పారిశుద్ధ్య కార్మికుల భద్రత, ఆరోగ్య పరీక్షలు, వర్క్ మానిటరింగ్ వ్యవస్థపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎస్ఎఫ్ఎల నిర్లక్ష్యం, అత్యల్ప సదుపాయాలతో ప్రజల కోసం కష్టపడే పారిశుద్ధ్య కార్మికుల భద్రతపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

# నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ గా గ్రేడ్ 1 ఐ ఏ ఎస్ అధికారిని నియమించండి

## నిజాంపేట్ కార్పొరేషన్ చైన్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రస్తుత గ్రేడ్ 3 స్థాయి కమిషనర్ వల్ల మౌలిక వసతుల కల్పనలో విఫలం, అవినీతి అక్రమాలు అధికమాయ్యాయని ఆయనను వెంటనే బదిలీ చేయాలనీ డిమాండ్ చేస్తూనిజాంపేట్ కార్పొరేషన్ చైన్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. బంధు/వర్గ ప్రీతి, పారిశుద్ధ్యం డంపింగ్ యార్డ్, సివిల్ వర్క్, టౌన్ ప్లానింగ్, ఆర్థిక నిధుల దుర్వినియోగం చేరని ఆరోపించారు, ప్రజలతో సంబంధాలు ఫిర్యాదులపై ఉదాసీనత మరియు పార్కులు రోడ్ల ఆక్రమణలు వంటి అంశాల్లో విఫలమైన ప్రస్తుత కమిషనర్ సాబీర్ అలీని బదిలీ చేసి గ్రూప్ వన్/ఐఏఎస్ అధికారిని కార్పొరేషన్ కి కమిషనర్ గా నియమించి, కార్పొరేషన్ను కాపాడాలని ధర్నా మరియు కోతులకి వినతిపత్రం నిజాంపేట్ కార్పొరేషన్ చైన్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది..




# కొడంగల్, బొంరాస్పేట్, దౌల్తాబాద్, దుద్యాల ఆర్ యుపిపి , టీఎస్ మండల కార్యవర్గాల ఎన్నిక

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



వికారాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు డాక్టర్. మానుపురి వెంకటేశ్వర్లు నేతృత్వంలో ప్రధాన కార్యదర్శి ఎజాజ్ అహ్మద్ సమన్వయంతో నేడు కొడంగల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ మండల కార్యవర్గాలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ టెట్ పరీక్ష నుండి భాషా పండితులకు మినహాయింపు కోసం రాష్ట్ర శాఖ కృషి చేస్తుందని మనందరం అందుకోసం ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైంది అని పిలుపునిచ్చారు.ఎంపికైన వారికి జిల్లా ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా నియామక పత్రాలు ఇచ్చి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పై కార్యక్రమాన్ని ఎన్నికల పరిశీలకులుగా గౌరవాధ్యక్షులు కరుణాకర్, కోశాధికారి మహేందర్, ఉపాధ్యక్షులు గుంజా వెంకటయ్య, సత్యనారాయణ నిర్వహించడం జరిగింది.రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ కొడంగల్ మండల అధ్యక్షులుగా అలీ భాష, ప్రధాన కార్యదర్శిగా జి చంద్రకాంత్, మహిళా ప్రతినిధిగా చంద్రకళబాయి, కోశాధికారిగా వేనయ్య, ఉపాధ్యక్షులుగా గోవర్ధన్, గౌరవ అధ్యక్షులుగా విజయలక్ష్మి, కేసీ శ్రీనివాసులు, సంయుక్త ప్రచార కార్యదర్శిగా ప్రమీల, ప్రచార కార్యదర్శిగా శుక్లాదేవి, జిల్లా కార్యదర్శులుగా బనలక్ష్మి, రత్న కళ ఎన్నిక కావడం జరిగింది. బొమ్రాస్పేట్ అధ్యక్షులుగా మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నరసింహులు, మహిళా అధ్యక్షులుగా రిజ్వాన, కోశాధికారిగా కృష్ణ ఎన్నిక కావడం జరిగింది.దౌల్తాబాద్ మండల అధ్యక్షులుగా నాగప్ప, ప్రధాన కార్యదర్శిగా ద్వారకానాథ్, మహిళా అధ్యక్షులుగా లక్ష్మి, కోశాధికారిగా రవి ఎన్నిక కావడం జరిగింది. దుద్యాల మండల అధ్యక్షులుగా వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా యాదగిరి మహిళా అధ్యక్షులుగా రత్నమాల కోశాధికారిగా గోవర్ధన్ ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్, భాష ఉపాధ్యాయులు బాలరాజ్, రేణుకా బాయి, సమీనా కౌసర్, పుష్పలత, చంద్రశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గా బైరీ నవీన్ గౌడ్ నియామకం

## నియామక పత్రం అందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి..

కాప్రా నీలగిరి వార్త..

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాప్రా డివిజన్ కార్యకర్తలు నాయకుల అందరి అభిప్రాయం మేరకు కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గా బైరీ నవీన్ గౌడ్ ని శనివారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షం లో కాప్రా డివిజన్ అధ్యక్షుడు గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది.అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువ నాయకులు బైరీ నవీన్ గౌడ్ ను అభినందిస్తూ ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నుండీ ప్రారంభమైన రాజకీయ ప్రస్థానం బి ఎల్ ఆర్ ట్రస్ట్ ఇంచార్జ్ గా సేవలను అందిస్తూ ఎల్లారెడ్డి గూడా గ్రామ సేవా సంఘం అధ్యక్షులు గా విశిష్టమైన సేవలను అందించి, రాజకీయ రంగం లో అనుభవం ఉన్న కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి నవీన్ గౌడ్ అని బి ఆర్ ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షులు గా పార్టీ బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన అశాభావం ను వ్యక్తం చేస్తూ నవీన్ గౌడ్ కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. బైరీ నవీన్ గౌడ్ మాట్లాడుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తనపై నమ్మకం ఉంచి కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడుగా నియమించిన సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలుపుతూ బి ఆర్ ఎస్ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కార్యకర్తలను సమన్వయ పరచుకుంటూ పార్టీ నీ బలోపేతం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



# బీహార్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంలగా మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

నిన్న జరిగిన ఎన్నికల ఫలితాల్లో బీహార్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంలో కుతుబుల్లాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో 126 డివిజన్ లో విజయోత్స సందర్భంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం టపాకాయలు పేల్చడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా బిజెపి మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ ఎస్ మల్లారెడ్డి ,గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి రావు కేశవ్ యాదవ్ మరియు డివిజన్లోని ముఖ్య నాయకులు.. రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుధ, సిద్ధిరాం రెడ్డి, పరశురాం ,సిద్ధారెడ్డి , జగన్, నరేష్ గౌడ్ , రాజు,మురళీకృష్ణ ,మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# కల్యాణ మండప నిర్మాణ పనులను పరిశీలించిన

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126వ డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయలి ఆవరణలో నూతనంగా నిర్మించబోయే కల్యాణ మండప నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న హన్మంత్ రెడ్డి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కే. నరేందర్ రెడ్డి, ధర్మకర్తలు వేణు గౌడ్, బుచ్చిరెడ్డి, రవీందర్, మేడ్చల్ ఎస్సీ సెల్ కన్వీనర్ చెన్నయ్య, డివిజన్ అధ్యక్షులు గణేష్, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్ భాయ్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, భరత్ గౌడ్, అలేటి శ్రీనివాస్, యువరాజ్, చంద్రశేఖర్, వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అఖిల్, ఆర్.కే., సోమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా మియాపూర్ లో అన్న దాన కార్యక్రమం..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..



ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు మియాపూర్ 108 డివిజన్ ప్రగతి ఎంక్లేవ్ వాస్తవ్యుడు పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రాజేష్ ను కలిసి హృదయపూర్వక జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ సందర్భంగా పెదపూడి రాజేష్ మియాపూర్ బొల్లారం చౌరస్తాలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ప్రసాద్ టీం పాల్గొన్నారు.మియాపూర్ 108 డివిజన్ నుండి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, సుదులగుంట్ల ప్రసాద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, మధు సుధన్ రెడ్డి, తులసి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, పవన్, బాలు, అభిజిత్, రాము, లక్ష్మణ్, నరేష్ (నాని) లు పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సాంప్రదాయ శాలువాతో పెదపూడి రాజేష్ ను సత్కరించడంజరిగింది.

# జూబ్లీహిల్స్ విజయంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో ఘన విజయాన్ని సాధించిన నవీన్ యాదవ్ కి హృదయపూర్వక అభినందనలు తెలియ జేస్తూ ఈ చారిత్రాత్మక విజయం తెలంగాణ రాష్ట్ర మాన్యమయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి నాయకత్వానికి, ప్రజల అచంచల విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ఈ విశిష్ట విజయాన్ని పురస్కరించుకొని, మియాపూర్ ఆర్బీఆర్ ప్రాంగణంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబ రాలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో రాచమల్ల భాస్కర్ గౌడ్ ,పెద్దలు,స్థానిక నాయకులు, యువత, కార్యకర్తలు, ప్రజలు విస్తృతంగా పాల్గొని సంబరాలను సందడిగా జరిపారు. ఈ సందర్భంగా మిఠాయిల పంపిణీ కూడా జరిగింది. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ గారి మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ విజయం ప్రజల తీర్పు, ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. నవీన్ యాదవ్ గారి విజయం యువ నాయకత్వం, ప్రజాసేవ పట్ల అంకితభావం గెలిచిందని అభినందించారు. రాష్ట్ర అభి వృద్ధి, పారదర్శక పాలన దిశగా రేవంత్ రెడ్డి నాయకత్వం ప్రజలకు ఆశాజ్యోతి కల్పిస్తుందని అన్నారు. మియాపూర్ ప్రజలతో కలిసి పనిచేసి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామని వెల్లడించారు.



ఈ కార్యక్రమంలో రాచమల్ల భాస్కర్ గౌడ్ , సుబ్బారావు, చక్రపాణి, మధు, వెంకటేశ్వరరావు, రమేష్, రాజేష్, కామినేని వాసు ,సుబ్బరాయుడు, నరసింహ, రమేష్, వంశీ, వినోద్, ప్రవీణ్, సతీష్, సాయి నిఖిల్, రత్నచారి, సుబ్బ నాయుడు, బాల కృష్ణ, కార్యకర్తలు, పలువురు నాయకులు పాల్గొన్నారు

# టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ రద్దు

## డిసెంబర్ లో రాష్ట్ర మహాసభలు
## రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తృతీయ మహాసభలు డిసెంబర్ లో జరపాలని ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్ణయించింది. కాలపరిమితి ముగిసినందున ఫెడరేషన్ రాష్ట్ర కమిటీని పూర్తిగా రద్దు చేస్తూ తీర్మా నించింది. రాష్ట్ర మహాసభల నిర్వహణకు కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేస్తూ సమావేశం తీర్మానించింది. శనివారం హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని జిల్లాల నుంచి రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య ను సంఘం నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వ్యవస్థాపక సభ్యుల సమావేశం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అదేవిధంగా 2025-27 సంవత్సరాలకు గాను రాష్ట్ర అధ్యక్షుడి నేతృత్వంలో జరిగిన జిల్లాల మహాసభల్లో ఎన్నికైన జిల్లా కమిటీలు యధావిధిగా కొనసాగించాలని సమావేశం తీర్మా నించి ంది. ఇప్పటివరకు మహా సభలు జరగని జిల్లాల్లో ఉన్న అన్ని పాత కమిటీలను రద్దు చేస్తూ తీర్మా నించింది. త్వరలో ఆయా జిల్లాల్లో అడ్ హక్ కమిటీలు వేసి జిల్లా మహాసభలు జరపాలని, నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ స్కీం అమలు చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య,వైద్య సదుపాయం కల్పించాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలు చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

**బసవ పున్నయ్య తొలగింపుకు రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఆమోదం**

ఫెడరేషన్ ను విచ్చిన్నం చేసి నవతెలంగాణలో పనిచేస్తున్న జర్నలిస్టులను, రాష్ట్ర నాయకులను, ఫెడరేషన్ సభ్యులను తప్పుదారి పట్టిస్తూ సంఘానికి సంబంధించిన లెక్కలు చెప్పకుండా సంఘం యొక్క కార్యక్రమాలు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన బసవ పున్నయ్యను తొలగిస్తూ రాష్ట్ర అత్యవసర సమావేశం చేసిన తీర్మానాన్ని ఈ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన సభ్యత్వ రుసుము లెక్కలు చెప్పకుండా, డైరీ, మ్యాగజిన్ ద్వారా ఫెడరేషన్ కు వచ్చిన ఆదాయం లెక్కలు చూపకుండా, జిల్లాల మహాసభలు జరపకుండా అడ్డుకుంటూ, సంఘాన్ని విచ్చినం చేసిన అతన్ని ఫెడరేషన్ నుండి శాశ్వతంగా బహిష్కరించడాన్ని సభ్యులందరూ విస్త్రృతస్థాయి ఏకగ్రీవంగా ఆమోదించారు. బహిష్కరణకు గురైన బసవ పున్నయ్య కు ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదని సమావేశం స్పష్టం చేసింది. ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని సమావేశం తీర్మానించింది. ఈ విషయాన్ని జర్నలిస్టులు, ఫెడరేషన్ శ్రేయోభిలాషులు గ్రహించాలని విజ్ఞప్తి చేసింది. టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో ఆయన కార్యక్రమాలు చేస్తే... అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకునే బాధ్యతలను రాష్ట్ర కన్వీనింగ్ కమిటీకి అప్పగించింది.




**రాష్ట్ర మహాసభల కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర తృతీయ మహాసభల నిర్వహణ,ఇతర కార్యక్రమాల నిర్వహణకు ఎనిమిది మంది తో రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కన్వీనర్ గా మామిడి సోమయ్య, కో- కన్వీనర్లుగా పులిపలుపుల ఆనందం,బండి విజయ్ కుమార్,ఎం. యాదగిరి,వల్లాల జగన్,ఆర్. వెంకటేశ్వర్లు, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు,కర్ర అనిల్ రెడ్డి, జి.వెంకటేశ్వర్లు ఉన్నారు. అదేవిధంగా సంఘం జాతీయ వ్యవహారాల కమిటీ కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్టు కూసం సారంగపాణి ని సమావేశం నియమించింది.

# అర్హత లేని అసమర్థ నిజాంపేట్ కమిషనర్ని బదిలీ చేయాలి

## ఆకుల సతీష్
## నిజాంపేట్ జెయింట్
## యాక్షన్ కమిటీ

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

నిజాంపేట్ మున్సిపల్ ప్రస్తుత 3 స్థాయి కమిషనర్ మౌలిక వసతుల కల్పనలో విఫలం, అవినీతి అక్రమాలు బంధు/వర్గ ప్రీతి, పారిశుద్ధ్యం డంపింగ్ యార్డ్, సివిల్ వర్క్, టౌన్ ప్లానింగ్, ఆర్థిక నిధుల దుర్వినియోగం, ప్రజలతో సంబంధాలు ఫిర్యాదులపై ఉదాసీనత మరియు పార్కులు రోడ్ల ఆక్రమణలు వంటి అంశాల్లో విఫలమైన ప్రస్తుత కమిషనర్ సాబీర్ అలీని బదిలీ చేసి గ్రూప్ వన్/ఐఏఎస్ అధికారిని కార్పొరేషన్ కి కమిషనర్ గా నియమించి, కార్పొరేషన్ను కాపాడాలని ధర్నా మరియు కోతులకి వినతిపత్రం నిజాంపేట్ కార్పొరేషన్ చైన్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నిజాంపేట్ జైన్యాక్షన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ చట్టం ప్రకారం కార్పొరేషన్ల కి కమిషనర్ గా నియమించాలంటే కనీస గ్రూప్ వన్ లేక ఐఏఎస్ అధికారులు కమిషనర్ గా నియమించాలి. నిజాంపేట్ కార్పొరేషన్ కి కార్పొరేషన్ కి గతంలో ఐఏఎస్ అధికారి మరియు ముగ్గురు గ్రూప్ అధికారులు ఇద్దరు గ్రూప్ టు అధికారులు కమిషనర్ గా పనిచేయడం జరిగింది. కానీ 2022 తర్వాత కార్పొరేషన్కు అర్హత లేకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం రామకృష్ణ అనే వెటర్నరీ డాక్టర్ని కమిషనర్ గా నియమించి కార్పొరేషన్ బ్రష్ట్ పట్టించడమే కాకుండా దివాలా తీయడానికి కారణమవ్వడమే కాకుండా కార్పొరేషన్ పరువు పంట కలిపారు.. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ఐఏఎస్ అధికారులు కానీ గ్రూప్ వన్ అధికారిని నియమించకుండా చిన్న మున్సిపాలిటీ కి కమిషనర్ గా చేయాల్సిన ప్రస్తుత కమిషనర్ సాబీర్ అలీ కార్పొరేషన్ కు కమిషనర్ గా ఎలా నియమించారు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి.. ప్రస్తుత కమిషనర్ వచ్చాక ఉన్న కాస్త నిజాంపేట కార్పొరేషన్ పరువు మంట కలవడమే కాకుండా పరిపాలన గాడిద తప్పడం మరియు అవినీతి అక్రమాలు మరియు కార్పొరేషన్ పూర్తిగా దివాళి తీసి కనీస అవసరాలు కూడా తీర్చలేని కమిషనర్ గా ముద్ర వేసుకోవడం కాకుండా ఒకవైపు మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ లేకపోవడం ప్రస్తుత



కమిషనర్ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ, తన వర్గం వరకే కాంట్రాక్టులు మరియు తన వర్గం వారిని ఉద్యోగులుగా బదిలీలో తెచ్చుకొని ఉన్నతమైన పోస్టులు ఇస్తూ కార్పొరేషన్ లో వర్గ విభజన తీసుకొచ్చాడు రెండుసార్లు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు పొందిన కార్పొరేషన్ లో ఎక్కడ చూసినా పరిశుభ్రత లేకుండా అపరిశుభ్రమైన కార్పొరేషన్ ఏర్పడడానికి కారణంబోతులైన ప్రస్తుత కమిషనర్ను తక్షణమే మార్చివేసి ఐఏఎస్/గ్రూప్1 అధికారులను నియమించాలని డిమాండ్ చేస్తున్నాం.. లేనియెడల అతి త్వరలో కలెక్టర్ /సిడిఎంఏ ఆఫీస్ ముందు కార్పొరేషన్ ప్రజలతో కలిసి కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, డాక్టర్ రాజు, అమలేశ్వరి, మల్యాల రమణి, రామచంద్ర నాయక్, మేకల నగేష్, శ్రీనివాస్ గౌడ్, పులి బలరాం, కత్తి భీమరాజు, ఆంజనేయులు, చందు, అరుణ్ రావు, నర్సింగ్, సాయి కృష్ణారెడ్డి, అశోక్ నాయక్, మాధవరావు, శ్రీనివాస్, ఈశ్వర్ రెడ్డి,రాజు, హనుమయ్య, వీహెచ్పీ నేత వెంకటేష్, రామకృష్ణారెడ్డి, నరేష్ గుప్తా, లానా, నరోతం రెడ్డి, పాండు, బృందావన్ కాలనీ చంద్రశేఖర్, సాయి కృష్ణ కాలనీ సురేష్, వినోద్ నాయక్, శ్రీధర్ వారి మిత్రమండలి వివిధ కాలనీలా ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

## బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి
## మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి**

విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు. గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు. తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మిడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మిడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ నియమించినందుకు

## తెలంగాణ శాసనసభాపతి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన
## వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నియమించినందుకు తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు . గడ్డం. ప్రసాద్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ కార్యకర్తలను గుర్తిస్తుందని ప్రసాద్ కుమార్ లాంటి గొప్ప మనసున్న నాయకులు చాలా అరుదుగా ఉంటారని తన కష్టాన్ని గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ చేయడం చాలా సంతోషంగా ఉందని ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్క నాయకుడికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు తనకి ఇచ్చిన బాధ్యతను పదవికి వాణ్ణే తెచ్చేలా ముందుకు సాగుతానని మార్కెట్ అభివృద్ధికీ కృషి చేస్తానని రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు. అర్ధ. సుధాకర్ రెడ్డి ,చామల. రఘుపతి రెడ్డి , ఆర్టిఏ మెంబెర్ జాఫర్ , వైస్ చైర్మన్ మల్లేషం,శివయ్య, కర్ణాకర్ రెడ్డి, ప్రవీణ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా మంజూరు అయిన భవిత భవనాల పనులను వెంటనే మొదలుపెట్టాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి పాఠశాల భవనాల మరమ్మత్తులు, యూనిఫాం, డ్రాప్ బాక్స్, విద్యుత్తు, టాయిలెట్స్ తదితర అంశాలపై ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ , ఇడబ్ల్యుఐడిసి ఏఇ లు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, కేజీబీవి ప్రత్యేక అధికారులు, ప్రధానోపాధ్యాయులతో జూమ్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...నూతనంగా మంజూరు అయిన పెద్దేముల్, తాండూర్, చౌడాపూర్ మండలాల్లో భవిత కేంద్రాలకు వెంటనే పనులు మొదలు పెట్టి పూర్తి చేయాలన్నారు. పాఠశాల భవనాలపై నీరు నిలవకుండా, చెత్త చెదారం లేకుండా చూడాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా టాయిలెట్లు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పదవ తరగతి లో మంచి ఫలితాలు వచ్చే విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో ముఖ హాజరు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. మండల విద్యాధికారులు పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహాలకు, పాఠశాలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని పౌరస అధికారాలకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు వసతి గృహాల్లో ఎప్పటికప్పుడు విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకా దేవి, పంచాయతీ రాజ్ ఇ.ఇ.ఉమేష్, ఎంఇఓ లు పాల్గొన్నారు.




# భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి ఘనంగా పురస్కరించుకున్నారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ రాష్ట్రం దేదియపడ, నర్మదా జిల్లా నుండి గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపేంద్ర పటేల్ తో కలిసి జెన్జాతీయ గౌరవ్ వర్ష్ పక్వాడ నవం బర్ 1 నుండి 15 నుండి పక్షం రోజులు నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో భాగం గా ఏర్పాటు చేసిన బహిరంగ సభ ద్వారా ప్రధాన మంత్రి సందేశాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డీఎంహెచ్ఓ డి .స్వర్ణకుమారి, బీసీడీఓ మాధవరెడ్డి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు , గిరిజన సంక్షేమ అధికారులు విద్యార్థులు వీక్షించారు. జెన్జాతీయ గౌరవ్ వర్ష్ పక్వాడ ముఖ్య ఉద్దేశం దేశంలోని అట్టడుగున ఉన్న గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చెందే దిశగా పనిచేస్తుంది. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి వికారాబాద్ జిల్లాలో 13 మండలాల్లోని 31 గిరిజన గ్రామాలను గుర్తించడం జరిగింది. ప్రతి గ్రామానికి 2 కోట్ల రూపాయల నిధులతో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ఇట్టి నిధులను ఉపయోగిస్తారు.





# "గండ్లూరీ"జంటకు"తనగుల"దీవెన

నీలగిరి వార్త / నల్గొండ జిల్లా బ్యూరో/ నవంబర్ 15

తమ కలల సౌదాలను నిర్మించుకోవాలని ఎన్నో కలలు కన్నా వరుడు సాయి కిషన్ ( కీర్తిశేషులు గండ్లూరి రంగారావు, ఉమామహేశ్వరి కుమారుడు.) వధువు లక్ష్మి మేఘన చెరువు మల్లికార్జున శర్మ మంజుల పుత్రిక) జంట వేద బ్రాహ్మణోత్తముల మంత్రోచ్ఛరణల మధ్య ఏకమై తమ నూతన దాంపత్య జీవితానికి ముఖ్యమైన మూడుముళ్ల బంధానికి నిర్ణయించిన 15 శనివారం ఉదయం 10 గం,13 నిమిషాలకు ముహూర్తం ఖరారు చేశారు. ఆ బ్రహ్మ ముహూర్తాన హైదరాబాద్ నగర పరిధి జిల్లెలగూడలోని హోటల్ స్వాగత్ గ్రాండ్ కన్వెన్షన్ భాస్కర హాల్లో ఘనంగా జరిగిన వివాహ మహోత్సవ వేడుకకు టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు బంధుమిత్రులతో ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులకు, ఆహ్వానితులు కన్నంరాజు వెంకటేశ్వరరావు శైలజ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# గిరిజన శాఖ ఆధ్వర్యంలో బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు

**కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జన జాతీయ గౌరవ దివాస్ వారోత్సవాలు**

**25 ఏళ్లకే దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి బిర్సా ముండా**

**జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి చత్రు నాయక్**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో స్థానిక బంజారా భవన్ లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివాసి నాయకుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్గొండ జిల్లా గిరిజన శాఖ అధికారి ఛత్రు నాయక్, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి మాట్లాడుతూ బిర్సా ముండా ఆదివాసీలకు చేసిన సేవలు మరువలేని అని ఆయన సేవను గుర్తించి కేంద్ర ప్రభుత్వం జన జాతీయ గౌరవ్ దివాస్ వారోత్సవాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా అధికారి ఛత్రు నాయక్ మాట్లాడుతూ 25 ఏళ్లకే దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన బిర్సాముండాను స్మరిస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నవంబర్ 01 తేదీ నుండి 15వ తేదీ వరకు దేశవ్యాప్తంగా దిర్సముండా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. అంతేకాకుండా గిరిజన నాయకుడు పోరాటం వారసత్వాన్ని స్మరించుకుంటూ ఆధునిక భారతదేశ చరిత్రలో ఈ దిగ్గజ వ్యక్తి 150 జయంతి వేడుకలను దేశం ఏడాది పొడవునా నిర్వహిస్తూ ఆయన ఆకాంక్షలు స్వేచ్ఛ న్యాయం గుర్తింపు గౌరవం మన దేశ యువతకు మరింత స్ఫూర్తినిస్తాయని వారు తెలిపారు. బంజారా నాయకులు మాట్లాడుతూ బిర్సా ముండా స్ఫూర్తితో గిరిజన సమాజానికి కృషి చేయాలని గిరిజన సంస్కృతి మరుగున పడకుండా గ్రామాలలో స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు నిర్వహించాలని వారు తెలిపారు. గిరిజన సంస్కృతి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆ సంస్కృతి మరుగున పడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని అవగాహన కార్యక్రమంలో తాండ గ్రామాల స్థాయిలో నిర్వహించాలని వారు కోరారు. అనంతరం విద్యార్థులు బంజారా వేషధారణలో నృత్యాలతో అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటుటుడే డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ నాయక్, ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో డానియల్ జిల్లా సహాయ అధికారి శ్రీనివాస్ ఏవో పార్థ సారధి ఎం సి ఓ డీవీ నాయక్ బంజారా నాయకులు లక్ష్మణ్ నాయక్ పాపా నాయ క్ రామ్ సింగ్ నాయక్ వసతి గృహ సంక్షేమ అధికారులు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీఈటీలు ఏఎన్ఎంలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్షలొ రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థిని చైత్ర శ్రీ

**విద్యార్థిని చైత్రను అభినందించి సన్మానించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

నీలగిరి వార్త/ నల్గొండ జిల్లా బ్యూరో /నవంబర్ 15.

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి రామలింగ చారి స్వాతి దంపతుల కుమార్తె బొడ్డుపల్లి చైత్రశ్రీ జాతీయ స్థాయి లో నిర్వహించే మాథ్స్ ఓలంపియడ్ పరీక్షలో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించారు చైత్ర శ్రీ మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నారు రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించిన సందర్భంగా విద్యార్థిని చైత్ర శ్రీ ను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి అభినందించి సన్మానించారు ఈ సందర్భంగా పాప తల్లితండ్రులు రామలింగ చారీ స్వాతి మరియు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస చారీ ఇంచార్జ్ శ్రీను పాఠశాల యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలిపారు భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత శిఖరాల అధిరోహించి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు.



# యం.జి.యూ సమస్యలపై తీన్మార్ మల్లన్న వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ కీలక భేటీ

నీలగిరి వార్త/ నల్గొండ / నవంబర్ 15

మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎంఎల్సీ తీన్మార్ మల్లన్న ముందడుగు వేశారు. నేడు యం.జి.యూ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్‌ను విశేషంగా కలిసిన మల్లన్నకు వీసీ శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వీసీ అల్తాఫ్ హుస్సేన్ యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పరిపాలనా, అకాడెమిక్ సమస్యలు, హాస్టల్, తప్పనిసరి సదుపాయాలు, భవనాల మరమ్మతులు, పరీక్షల ఆలస్యం, రిజల్ట్‌లు వంటి అనేక అంశాలను ఎంఎల్సీ తీన్మార్ మల్లన్నకు వివరించారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన చర్యలు తీసుకుంటామని వీసీ హామీ ఇచ్చారు... ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం, సంబంధిత శాఖల నుండి అవసరమైన సహకారం అందేలా కృషి చేస్తామని, విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఫాలోఅప్ చేస్తామనిఎమ్మెల్సీ మల్లన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి వట్టే జానయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కొమ్మల ప్రవీణ్ రాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరి శంకర్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నర్సయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు నాగరాజు గౌడ్, రంగన్నతో పాటు టి.ఆర్.పి పార్టీ వివిధ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# పై చదువుల కోసం ప్రోత్సాహక సహాయం

**మందుల సూర్య కిరణ్**

మద్దిరాల నీలగిరి వార్త నవంబర్ 16

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో పై చదువుల కోసం ప్రోత్సాహక సహాయం అందజేయటం జరిగినది శనివారం తుంగతుర్తి శాసనసభ్యులు అందుల సామేలు ఆదేశానుసారం మందుల సూర్య కిరణ్ చేతుల మీదుగా మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు యాదవ్ కుమారుడు మురళీకృష్ణ యాదవ్ పై చదువుల కోసం యూకే (లండన్) ఎమ్మెస్(%ఎం%) చదవటానికి వెళుతున్న విషయం తెలిసి ప్రోత్సాహకరంగా 50,000 ల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది ఈ సందర్భంగా అవిల మల్లు మాట్లాడుతూ మా కుమారుని పై చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కుమారుడు సూర్య కిరణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.



# తోపుచర్ల లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

నీలగిరి వార్త / మిర్యాలగూడ/ నవంబర్ 15




దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల మాడుగులపల్లి మండలం లో సిడిపిఓ ఆదేశానుసారం తోపుచర్ల హై స్కూల్ నందు బేటి బచావో బేటి పడావో కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీగల్ ఆఫీసర్ వెంకన్న మాట్లాడుతూ కిశోర బాల బాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు బాల్య వివాహం చేస్తే అందుకు శిక్షలు జరిమానాలు గురించి తెలియజేయడం జరిగింది. పిల్లలకు అక్రమ దత్తత ,శిశువిక్రయాలు, భ్రూణహత్యలవల్ల కలిగే శిక్షలు వాటి గురించి పిల్లలకు అవసరమయ్యే హెల్ప్ లైన్లు 1098 ,100 పిల్లలకు తెలియజేయడం జరిగింది . గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పర్సనల్ హైజిన్ గురించి పోషకాహారం గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ %జీ%.నాగమణి, %+%.లక్ష్మి ,హై స్కూల్ అరుణ కుమారి, హై స్కూల్ టీచర్స్ ,జి రమేష్,ఎండీ జఫరు డి సాయికుమార్,డి స్వాతి,,వి.శ్రీనివాసులు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రమేష్ , రమణి,ఆశ్రిత ఎన్జీవో కవిత, అంగన్వాడీ టీచర్లు చంద్రకళ,లలిత, తిరుపతమ్మ, బాల బాలికలు పాల్గొన్నారు.

# డిఎంహెచ్ వో గా పెండెం వెంకటరమణ భాధ్యతల స్వీకరణ

నీలగిరి వార్త, సూర్యాపేట:-

జిల్లా నూతన వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ పెండెం వెంకట రమణ , ఎంబిబిఎస్ డిసిహెచ్ శనివారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఖమ్మం జిల్లాలో ప్రోగ్రాం అధికారిగా చేసి పదోన్నతి పై సూర్యాపేట జిల్లాకు వచ్చారు. ఈసంధర్భంగా ప్రోగ్రాం అధికారులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది పరిచయ కార్యక్రమము చేశారు. గతంలో ఆయన కరోనా సమయంలో సూర్యాపేట జిల్లా లో వ్యాక్సినేషన్ అధికారిగా సమర్థవంతంగా విధులు నిర్వహించారు.



# రాష్ట్ర మైనార్టీ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన

**వరంగల్ జిల్లా కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ అయూబ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



తెలంగాణ రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ అజారోద్దీన్ ని సచివాలయంలో మర్యాద పూర్వకం గా కలవడం జరిగింది. రాష్ట్రములో మైనార్టీ సమస్యలపై దుష్టి పెట్టి వారి అభ్యున్నత్తికై పాటుపడాలని అదే విధముగా రెసిడెన్సియల్. కాలేజ్ లలో చదివే విద్యార్తుల అవసరాలు వారి సమస్యలు త్వరథిగత్తిన పరిష్కరించాలని. ముఖ్యముగా ప్రభుత్వ రంగా ఉద్యోగాల పరీక్షలకు సిద్ధమవుతునా వారికి తగిన మైనార్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలనీ మంత్రి గారిని కలసి శాలువాతో సన్మానించి మైనారిటీల సమమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన సాను కూలం గా స్పందించి సమస్యలకు పరిష్కారానికి హామీ ఇచ్చారు. అని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అయూబ్ తెలిపారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం

మర్రిగూడ నీలగిరి వార్త నవంబర్ 15:

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ బాలం నర్సింహ అన్నారు. శివన్నగూడ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కుదాస్ పల్లిలో శనివారం ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మునుగోడు క్లస్టర్ఉద్యాన శాఖ అధికారి రావుల విద్యాసాగర్ రావు సీఈవో బండి మధుకర్ గౌడ్ డైరెక్టర్లు పొగాకు నరసింహ మాతంగి నరసింహ రాములు దామెర సత్తెమ్మ ఉత్తరయ్య పతాంజలి ఫీల్డ్ అసిస్టెంట్ కలకొండ యాదయ్య సిబ్బంది సిరగోని వెంకటేష్ రొమ్ముల కిరణ్ కుమార్ రాజశేఖర్ రెడ్డి కిరణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.





# బాల్య వివాహ రహిత తెలంగాణే లక్ష్యం

**డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ చైతన్య**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 15

మునగాల:మండలపరిధిలోని స్థానిక తెలంగాణ ఆదర్శ పాఠశాల నందు మహిళా శిశు సంక్షేమశాఖలోని మహిళా సాధికారాత కేంద్రం వారి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ బాలిక చైతన్యం (బేటీ బచావో బేటీ పడావో) కార్యక్రమం లో భాగంగా బాల్యవివాహలపై అవగహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి, మన రాష్ట్రాన్ని బాల్య వివాహ రహిత రాష్ట్రంగా మార్చడం మనందరి బాధ్యత.బాల్య వివాహాలు ఒక సామాజిక రుగ్మత.చిన్నవయసులోనే పెళ్లి చేయడం వల్ల బాలికలు వారి చిన్నతనాన్ని, చదువును కోల్పోతున్నారు. శారీరకంగా, మానసికంగా ఎదుగుదల సరిగ్గా లేకపోవడంతో, తల్లులుగా మారినప్పుడు వారు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇది వారి భవిష్యత్తును మాత్రమే కాదు, మొత్తం సమాజ పురోగతిని కూడా అడ్డుకుంటుంది.మన తెలంగాణ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి కఠిన చర్యలు తీసుకుంటోంది అని విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మీద ఒక స్కిట్ అర్థవంతంగా ప్రదర్శించడం జరిగింది. బాల్య వివాహాలను నిషేధిస్తూ చట్టాలు ఉన్నాయి. అన్నారు అదేవిధంగా పోలీసులు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (చిల్డ్రన్ హెల్ఫేర్ కమిటీ) సభ్యులుగా కలిసి ఎప్పటికప్పుడు బాల్య వివాహాలను అడ్డుకుంటున్నారు. మీ చుట్టుపక్కల ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే చిల్డ్రన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కీ కాని, 100 నెంబర్ కీ కానీ ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరని అన్నారు లిఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్ దీన్‌దయాళ్, మరియు పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ బి.సైదులు గౌడ్,ఉపాధ్యాయులు రామ కృష్ణ గారు, వాణిశ్రీ , సుస్మిత ,గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.





# ఏవీవీలో వీనుల విందుగా జరిగిన భాగవత పద్య పఠన పోటీలు






**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్థానిక ఏవీవీ జూనియర్ కళాశాలలో పాఠశాల స్థాయి విద్యార్థులకు పోతన భాగవత పద్య పటన పోటీలు ఆనంద ఉత్సాహల మధ్య వీనుల విందుగా జరిగినవి సభా అధ్యక్షత వహించిన ఆచార్య ఎస్ ఎస్ వి ఎన్ శర్మ తాను బాల్యంలో 50 50 పోతన పద్యాలు నోటికి నేర్చుకొని అప్ప చెప్పే వారమని ప్రతి వ్యక్తికి చిన్నప్పటినుండే భక్తి జ్ఞానము కలిగితే భవిష్యత్తు చాలా బాగా ఉంటుందని దానికి పోతన భాగవతం ఎంతో తోడ్పడుతుందన్నారు కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ చందా విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ గత 80 సంవత్సరాల నుండి ఈ ప్రాంగణంలో ఆచార్య చందా కాంతయ్య శ్రేష్టి ఆలోచనకు అనుగుణంగా ఈ పద్య ప ట ఠ పోటీలు నిర్వహించి ఎంతోమంది విద్యార్థుల లో భక్తిని కలిగిస్తూ విద్యార్థులు మంచి మార్గంలో నడుచుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో మనం గౌరవంగా బ్రతకాలంటే భాగవతం చదవాలన్నారు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ భుజే%శీ%దర్ రెడ్డి మాట్లాడుతూ భాగవత పద్యాలు నేర్చుకొని అందులో భావాన్ని గ్రహించి మీరంతా మంచి విద్యలు నేర్చుకోవాలన్నారు నిర్వాహకులు గందె శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం దక్షయజ్ఞం నుండి మీకు పద్యములు ఇచ్చామని వాటిని బాగా చదివి మీరు భగవంతుని కృపకు పాత్రులు కావాలని అన్నారు ఈ పోటీ కార్యక్రమంలో 34 పాఠశాలల నుండి 1600 మంది విద్యార్థులు పాల్గొని ఏవీ వీ ప్రాంగణమును పవిత్రమొనర్చారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొడిమాల శ్రీనివాసరావు పాలకవర్గ శాశ్వతసభ్యులు చందా శ్రీకాంత్ ఏవీ వీ విద్యాసంస్థల అధ్యాపక అధ్యాపకేతరబృందం న్యాయ నిర్ణేత లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫోటో రైట్ అప్ 15 ఎస్కెపి 1 సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేష్

**ధాన్యం పెండింగ్ బోనస్సు తక్షణమే చెల్లించాలి**

**సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్**

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

గత యాసంగిలో రైతులు సాగుచేసిన ధాన్యానికి ఇవ్వాల్సిన పెండింగ్ బోనస్సు ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత యాసంగిలో రైతులు సాగు చేసిన ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్సు చెల్లించకుండా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే అన్నారు. ఏడాది గడుస్తున్నా పెండింగ్ బోనస్ ను చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటీవల మొంతా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటకు ఎకరానికి 40 వేల రూపాయలు, పత్తి పంటకు 30 వేల రూపాయల పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పార్టీ కార్యకర్తలు అధ్యయనం చేయడంతో పాటు ప్రజలను చైతన్యవంతం చేసి పోరాటాలను రూపొందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, మందడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, శీలం అప్పారావు, బలుసు ప్రమీల, పొన్నం శివరాజు, గురజాల వెంకటేశ్వర్లు, పెదపాక మల్లేశ్వరరావు, పోతనబోయిన పెరుమాళ్ళు, దండా సైదారావు, ముక్కరాల నరసింహారావు, నెల్లూరి నాగేశ్వరరావు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు...




# వయోవృద్ధులను గౌరవిద్దాం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వయోవృద్ధులను గౌరవిద్దాం వారి అనుభవాల్ని స్వీకరిద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు వయోవృద్ధుల వాకతాన్ (ర్యాలీ) నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా పాల్గొని, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఈనెల 12 నుండి 19వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాచీన కాలం నుండి భారత దేశ సంస్కృతిలో వయోవృద్ధులను గౌరవించడం మన సంస్కృతి అని,వారి పట్ల ప్రతి ఒక్కరూ మర్యాదగా ఉండేవారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో కూడా అలాగే వయోవృద్ధులను గౌరవించి వారిపట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. సమాజంలో వయోవృద్ధుల ప్రాముఖ్యత చాలా గొప్పదని, వారు దిశా నిర్దేశకులని తెలిపారు. అలాగే ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మన కుటుంబంలో ఉన్న వయోవృద్ధులను అనగా గ్రాండ్ పేరెంట్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారితో మర్యాదగా ఉండాలని, వారి అనుభవం పిల్లలకు చాలా స్ఫూర్తిని స్తుందని అన్నారు. ప్రస్తుతము వయో వృద్ధుల సమస్యలు పిల్లలు కొడుకులు కోడళ్ళు సరిగ్గా చూసుకోవట్లేదని, వారిని ఇబ్బందులకు గురి చేస్తూ కొట్టడం తిట్టడం ఆస్తులు లాక్కోవడం ఇలాంటి సమస్యలు మా దృష్టికి చాలా వస్తున్నాయని. వారి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టామని, తల్లిదండ్రుల పోషణ సంక్షేమ చట్టం ప్రకారం బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటూ వారికి భరోసా కల్పిస్తున్నామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి.రాజమణి మాట్లాడుతూ, వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొడుకులు కోడళ్ళు, కూతుళ్లకి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారి బాధ్యతల్ని గుర్తింప చేస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లా మొత్తంగా వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టము టోల్ ఫ్రీ నెంబర్ 14567 గురించి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి , డి ఎం హెచ్ ఓ సాంబశివరావు , డీఈవో రంగయ్య నాయుడు, సి డి పి ఓ లు విద్య మధురిమ, దెబోరా సూపర్వైజర్లు, డిసిపిఓ ఉమా , సఖి అడ్మిన్ శ్రీలత జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది , జిల్లా వయోవృద్ధుల కమిటీ మెంబర్స్ మల్లారెడ్డి, రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపల్ వీర ఉపేందర్ , టీచర్స్, సిబ్బంది దాదాపు 150 మంది విద్యార్థులు, జిల్లాలోని పలు ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు, వయోవృద్ధుల అసోసియేషన్ మెంబర్స్, వయోవృద్ధులు మొత్తం 250 మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు.




# మరోసారి మానవత్వాన్ని చాటిన మల్లేశం

**క్యాన్సర్ భాదితుల కోసం విశేష విరాళం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఉత్తరప్రదేశ్ (లక్నో) లోని "కేరింగ్ సోల్స్ ఫౌండేషన్" సంస్థకు తన సేవాభావాన్ని మరింత బలపరుస్తూ లర్నర్స్ ల్యాండ్ స్కూల్స్ అధినేత తాళ్ళ మల్లేశం స్వచ్ఛందంగా 33, 420/– రూపాయలను విరాళంగా అందించారు. నిస్సహాయుల పట్ల నిజమైన దాతృత్వాన్ని చాటిన మల్లేశం ని సంస్థ ప్రతినిధులు, పలువురు అభినందించారు .ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ విద్యారంగ నాయకులు ఇలాంటి కార్యక్రమాలకు చేయూతనిస్తే, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ నిధులను క్యాన్సర్ బాధితుల సహాయార్థం సక్రమంగా వినియోగిస్తామన్నారు.మల్లేశం మాట్లాడుతూ భవిష్యత్ లో కూడా సేవా కార్యక్రమాల్లో తన వంతు సహకారం నిరంతరం ఉంటుందన్నారు. సమాజానికి చేయూతనిచ్చే ప్రతి సేవలో తాను ముందు ఉంటానని, నా స్ఫూర్తి మరొకరికి మార్గం కావాలని కోరారు.




# వండర్ మెమొరీ కిడ్ అవార్డు గెలుచుకున్న చిన్నారి ఇష్ణవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నవంబర్ 14 చిల్డ్రన్స్ డేను పురస్కరించుకొని హైదరాబాదులోని ఫిలిం కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల పోటీలలో హన్మకొండ గోపాలపురం చెందిన డాక్టర్ భీమగాని స్పందన డాక్టర్ భీమ గాని గోపీచంద్ ల నాలుగు సంవత్సరాల పాప ఇష్ణవి వండర్ మెమరీ కిడ్ గా అవార్డు గెలుచుకుంది. క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి అవార్డు కైవసం చేసుకుంది. అంతేకాకుండా ఈ కార్యక్రమం లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను అబ్బురపరిచి వారి మన్ననలు పొంది శేభాష్ అని పించుకోవడం జరిగిందిచిన్నారి ఇష్ణవి తల్లితండ్రులు భూపాలపల్లి లో వారి స్వంత క్లినిక్ స్టార్ట్ చిల్డ్రన్స్ హాస్పిటల్ లో డాక్టర్స్ గా విధులలో ఎంత బిజీగా ఉన్నా ఇష్ణవి విషయంలో మూడు నుంచి నాలుగు గంటల సమయాన్ని కేటాయించి తన లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి రాష్ట్రంలోనే బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల లో మొదటి బహుమతి గెలుచుకొని ఆదర్శంగా నిలబడ్డారు.ఈ సందర్భంగా చిన్నారి ఈష్ణవికి వండర్ మెమరీ కిడ్ అవార్డు రావడం పట్ల పాప తాత బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ భీమగాని యాదగిరి గౌడ్ గర్వంగా ఉందన్నారు.




# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.ఉనికిచర్ల మడికొండ తరాలపల్లి సిద్దార్థ నగర్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో పూర్తి ఐన అభివృద్ధి పనుల పరిశీలన.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు.శనివారం నగర పరిధి లోని ఉనికిచర్ల మడికొండ తరాలపల్లి సిద్దార్థ నగర్ ప్రాంతాల్లో పూర్తి ఐన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ నగర పరిధి లోని 46 వ డివిజన్ ఉనికిచర్ల ప్రాంతం లో నూతనం గా నిర్మించిన సిసి రోడ్ తో పాటు స్మశాన వాటిక లో ర్పాటు చేసిన బర్నింగ్ ప్లాట్ ఫాం,నీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన బోర్ ప్రహరీ గోడ తదితర అభివృద్ధి పనులను 64 వ డివిజన్ మడికొండ ప్రాంతం లో గ్రావెల్ రోడ్డు పనులను తరాలపల్లి లో సి సి రోడ్డు సిద్దార్థ నగర్ లో కమ్యూనిటీ హాల్ తో పాటు 15 వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మాణం కొనసాగుతున్న అర్బన్ ఆరోగ్య కేంద్ర (యు పి హెచ్ సి) నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొని వేగవంతం గా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఈ ఈ రవి కుమార్ డి ఈ రవి కిరణ్ ఏ ఈ రామన్న వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ ల సమస్యలు పరిష్కరించాలని

**తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమీషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ కి వినతి పత్రం సమర్పించిన.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమీషన్ చైర్మన్ తలాక్ అన్సారీని మర్యాద పూర్వకంగా కలిసి మైనారిటీ ల సమస్యలపై వినతి పత్రం సమర్పించిన అనంతరం ప్రసాద్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు సరిగ్గా కాక ఇప్పటికీ మైనార్టీలు ఇంకా వెనక బడిపోతూ ఉన్నారనీ కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టేసంక్షేమ పథకాలను పౌర సంబంధాల శాఖ ద్వారా విస్తృతగా ప్రచారం చేసి సాధారణ ప్రజలకు అందేలా రాష్ట్ర ప్రభుత్వ అన్ని శాఖల కమీషన్లు పనిచేయాలని అన్నారు.




# రంగనాయక స్వామి దేవాలయం మహా అన్నదానం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాశిబుగ్గ 20డివిజన్లోని రంగనాయక స్వామి దేవాలయంలో శనివారం దాతల సహకారంతోనే కార్తీక మాస చివరి శనివారం సందర్భంగా మహా అన్నదానాన్ని నిర్వహించినారు ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు ఈ కార్యక్రమంలో ఎన్ వెంకట్రావు రంగనాథ స్వామి దేవాలయం మాజీ అధ్యక్షులు వంగరి రవి మౌటంశ్రీనివాస్ వేముల నాగరాజ్ ఆరే రమేష్ కూరపాటి రోజా కోలా కవిత మంచాల సృజన గడ్డం భాస్కర్ బైరి రాముడు పిట్టల కోటేశ్వర్ పల్లకొండ కోటి సాగర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రోటావేటర్ లో పడి యువకుడు మృతి

**నీలగిరి వార్త వైరాటీ/ వైరా**

మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన హరీష్ ( 24) సంవత్సరాలు అదే గ్రామానికి చెందిన వాకదాని గోపి ట్రాక్టర్ అమర్చిన రోటవేటర తో అదే గ్రామానికి చెందిన ఓ రైతు వాకదాని వెంకన్న పొలంలో రోటవేటర్ వేస్తుండగా ప్రమాదవశాత్తు రోటవేటర్ లో పడి మరణించాడు ఈ దుర్ఘటన జరగడంతో ,గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి ,పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పెన్షన్ భిక్ష కాదు.. ప్రభుత్వం బాధ్యత

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆరోపణ..**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**



ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్మెంట్ అయిన తర్వాత పెన్షన్ల ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతూ బెజర్ అవుతున్నారు ప్రభుత్వానికి సేవ చేసిన తర్వాత రిటైర్మెంట్ అధికారులకు పెన్షన్ బిక్ష కాదు ఒక బాధ్యతా.. అని టీఎన్జీవో అధ్యక్షులు దారంశ్రీనివా సరెడ్డి ఆరోపిస్తున్నారు.వచ్చే బెనిఫిట్స్ కోసం కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు. పెన్షనర్లకు పనికావడం లేదు ఉద్యోగ విరమణ పొందిన తర్వాత జీవిత కాలం దాచుకున్న డబ్బు వస్తుందనుకొని.., బ్యాంకుల నుండి రుణ లనుతీసుకున్న వారు దానికి వడ్డీ, ఈఎంఐలు కట్టలేక తీవ్ర మనోవేదనకు గురవు తున్నారు.ఆడపిల్లలకు పెళ్లి చేయలేక ఇబ్బంది పడు తున్నారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాకపోవడంతో ఆందోళనతోగుండెపోటుతో మరణిస్తున్నారు. ముప్పయి ఏళ్ల పాటు ప్రజలకు సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్మెంట్ తర్వాత రావాల్సిన బెనిఫిట్స్ రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కనీసం వైద్యానికి డబ్బులు అందక అనారోగ్యం పాలవుతున్నారు. బెనిఫి ట్స్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరు తున్నారు.

## మిడ్ మానేర్ బ్యాక్ వాటర్ పట్టా భూములలో వరి పొలాల రైతులను ఆదుకోవాలి

**బీజేపీ ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మిడ్ మానేర్ బ్యాక్ వాటర్ పట్టా భూములలోకి వచ్చినవి అని వరి కోతల సమయంలో వరి పొలాలు, పత్తి చేనులు నీటిలో మునగడం ద్వారా రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ పక్షాన జిల్లా కలెక్టర్ కి వారి కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే ఆ పంట పొలాలను సందర్శించి రైతులకు న్యాయం చేయగలరని అదేవిధంగా ముంపు గ్రామాలలో ఉన్నటువంటి పెండింగ్ సమస్యలను, నిర్వాసితులకు ఇస్తామని చెప్పిన ఐదు లక్షల నాలుగు వేల రూపాయలను మరియు నిర్వాసితులకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయగలరని కలెక్టర్ ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్ ,లింగంపల్లి శంకర్, జింక అనిల్, ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, గుండె కర్ల లక్ష్మణ్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గోనె భాస్కర్ ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు సంతోష్ యాదవ్ యువమోర్చా మండల అధ్యక్షులు నాంపల్లి అరవింద్ ఎర్రం లక్ష్మీనరసు చింతకుంట నరసయ్య పోచంపల్లి భాను మర్రిపెద్ది వికాస్ మరియు రైతులు పాల్గొన్నారు.




## గౌతమ్ గ్రూప్ స్కూల్స్‌లో ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులు, పరిపాలనా సిబ్బందిగా బాధ్యతలు చేపట్టి తమ ప్రతిభను చాటడం కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఉపాధ్యాయుల పాత్రలో ఒదిగిపోయిన విద్యార్థులు కింది తరగతి విద్యార్థులకు పాఠాలను ఆసక్తికరంగా బోధించారు. ముఖ్యంగా గణితం, సైన్స్ పాఠాలను వివరించిన తీరు అందరిని ఆకట్టుకుంది. తరగతి గదుల్లో విద్యార్థుల వినూత్న బోధన శైలి అందరినీ మెప్పించింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత స్వభావం పెంపొందేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. స్వయంపరిపాలనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసా పత్రాలతో సత్కరించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరికిషన్, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## జీవన్ ప్రమాణ్ పునరుద్ధరణ క్యాంప్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ పై అవగాహన కలుస్తూ పెన్షనర్ల కోసం క్యాంప్ నిర్వహి స్తున్నట్లు ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్ కేంద్రంగా సోమవారం, మంగళవారం ఈ సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ నమోదు ప్రక్రియ పై సి.ఎం. పి.ఎఫ్ కార్యాలయం అధికారులు ద్వారా పెన్షనర్లకు సంపూర్ణ అవగాహన కలుగుతుందని తెలిపారు. పెన్షనర్లు పి.పి.ఓ కాపీ, ఆధార్ కార్డు, బ్యాంక్ ఎకౌంట్ పుస్తకం, పాన్ కార్డ్, ఆధార్ నెంబర్ కు జత పరిచిన ఫోన్ నెంబర్ తీసుకొని కేంద్రానికి రావాలని కోరారు.

# 19 న బూత్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**-బీజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి.**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

ఈనెల 19 న హుజురాబాద్ లో జరిగే కరీంనగర్ పార్లమెంట్ స్థాయి బూత్ కార్యకర్తల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా బీజేపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.మండలం లోని పర్లపల్లి గ్రామం లో శనివారం మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా త్వరలో జరగబోయే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పార్లమెంట్ పరిధి లోని కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ గ్రామం నుండి బూత్ అధ్యక్షులు, కార్యదర్శి, సోషల్ మీడియా కార్యకర్తలతో బీజేపి రాష్ట్ర నాయకత్వం తో పాటుగా కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ సమ్మిళితం కానున్నారని తెలిపారు.రెండేళ్లుగా అధికారం లో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలనపై ప్రజలకు వివరించేలా కార్యకర్తలకు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీల పరంగా ప్రజలకు ఏమాత్రం న్యాయం జరగడం లేదని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను ప్రజలకు వివరించి ఎండగట్టుతామని అన్నారు.సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా పార్లమెంట్ స్థానిక ఎంపీ ఆధ్వర్యంలో పరిధిలో జరగబోయే పాదయాత్ర లో కార్యకర్తలు, ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు .వందే మాతరం గీతానికి 150 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ప్రతీ గ్రామం లో అలాగే మండల స్థాయిలో గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఉండా లని తెలిపారు.రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య,సీనియర్ నాయకులు కరివేద జగన్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, అధికార ప్రతినిధి తాళ్లపెల్లి రాజు,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్,ఐల రాజశేఖర్,బూర్గు శ్రీనివాస్ రెడ్డి,వేల్పుల ఓదయ్య,బూత్ అధ్యక్షులు గట్టు రాజు,బుడిగె మహేష్, పిట్టల మహేష్,జాడి రాజు,సుద్దాల సతీష్, పల్లె శ్రీనివాస్ రెడ్డి,మూడపల్లి కుమార్, గొల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## మిడ్ మానేర్ బ్యాక్ వాటర్ పట్టా భూములలో వరి పొలాల రైతులను ఆదుకోవాలి

**బీజేపీ ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మిడ్ మానేర్ బ్యాక్ వాటర్ పట్టా భూములలోకి వచ్చినవి అని వరి కోతల సమయంలో వరి పొలాలు, పత్తి చేనులు నీటిలో మునగడం ద్వారా రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ పక్షాన జిల్లా కలెక్టర్ కి వారి కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే ఆ పంట పొలాలను సందర్శించి రైతులకు న్యాయం చేయగలరని అదేవిధంగా ముంపు గ్రామాలలో ఉన్నటువంటి పెండింగ్ సమస్యలను, నిర్వాసితులకు ఇస్తామని చెప్పిన ఐదు లక్షల నాలుగు వేల రూపాయలను మరియు నిర్వాసితులకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయగలరని కలెక్టర్ ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్ ,లింగంపల్లి శంకర్, జింక అనిల్, ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, గుండె కర్ల లక్ష్మణ్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గోనె భాస్కర్ ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు సంతోష్ యాదవ్ యువమోర్చా మండల అధ్యక్షులు నాంపల్లి అరవింద్ ఎర్రం లక్ష్మీనరసు చింతకుంట నరసయ్య పోచంపల్లి భాను మర్రిపెద్ది వికాస్ మరియు రైతులు పాల్గొన్నారు





# బీసీ సాధికారిత సంఘం గ్రామ స్థాయి నుండి బలోపేతంకై, డిసెంబర్ 12 నుండి సభ్యత్వ నమోదు ప్రారంభం

**మొదటి విడుతలో లక్ష సభ్యత్వాల నమోదు లక్ష్యం**

**కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం**

**పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీసీ సాధికారిత సంఘం బలోపేతంకై, ఐక్యతకు,బీసీ హక్కుల సాధనకు, సమస్యలపై సమిష్టిగా పోరాడుటకు, బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఉపాధి, ఉద్యోగ పరంగా తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుటకు గాను,జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా రావాల్సిన కోటాను,బడ్జెట్లో రావాల్సిన వాటాను ఐక్యమత్యమే మహా బలం అని నిరూపించి బీసీ హక్కులను సంపూర్ణంగా,శాస్త్రీయంగా,చట్టబద్ధంగా డిసెంబర్ 12 వ తేది నుండి తెలంగాణ రాష్ట్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగునని,అట్టి సభ్యత్వ నమోదు కార్యక్రమం వేములవాడ పుణ్యక్షేత్రం నుండే ప్రారంభమగునని కొండ దేవయ్య పటేల్ గౌరవ అధ్యక్షులు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం, పొలాస నరేందర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు అన్నారు. మొదటి విడతలో రాష్ట్రంలో లక్ష సభ్యత్వాల నమోదుకై లక్ష్యం బీసీ సాధికారిత సంఘం సభ్యులు నేతలు చురుకుగా పాల్గొని నిర్ణీత గడువులోపున సభ్యత్వాలను సభ్యులు, నేతలు చురుకుగా పాల్గొనాలని, బీసీలం మన హక్కుల కోసం పోరాడక పోతే, పాలకవర్గాలు ఎప్పటికీ అధికారాన్ని బీసీలకు అప్పగించరని,మన బీసీ బిడ్డల భవిష్యత్ కోసం,మనం మన హక్కులను చట్టబద్ధంగా , శాస్త్రీయంగా సాధించుకోవడం కోసం బీసీ ఉద్యమాలు ఎవరు చేపట్టినను,మన వంతు బాధ్యతగా పాల్గొనాలని బీసీ నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు పిలుపునిచ్చారు. మనకు జనాభా దామాషా ప్రకారం రావాల్సిన హక్కులకై న్యాయపోరాటం రాజకీయ పోరాటం చేయకుంటే,రేపటి తరాలకు మనం అన్యాయం చేసిన వాళ్ళమ గుదుమని,బీసీ ఉద్యమాన్ని అణగదొక్కాలని,మన స్వరాన్ని అణచి వేయడానికి పన్నుతున్న బీసీ ఓట్లతో గెలుపొందిన నేతలు బీసీ రిజర్వేషన్ల అమలు చాతకాకుంటే,రాజీనామా చేయాలని డిమాండ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని,కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ బిల్లులు పార్లమెంటులో చర్చకు ప్రవేశపెట్టాలని ముక్తకంఠంతో డిమాండ్ చేద్దామని,బీసీ బిల్లులు పార్లమెంటులో ప్రవేశ పెడితే,బిల్లులకు మద్దతిచ్చే మిత్రులెవరో,వ్యతిరేకించే ద్రోహు లెవరో తెలుస్తుందని కొండ దేవయ్య, పోలాస నరేందర్ లు అన్నారు. బీసీ సాధికారిత సంఘ సభ్యత్వ నమోదు పుస్తకాలు సిద్దంగా ఉన్నాయని,డిసెంబర్ 12 నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం వేములవాడ పుణ్యక్షేత్రంలో ప్రారంభించబడుననీ కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు అన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణీ

**ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలోని అర్హులైన 19 మంది లబ్ధిదారులకు 07 లక్షల విలువ గల,రూరల్ మండల పరిధిలో అర్హులైన 10 మంది లబ్ధిదారులకు 03 లక్షల 48 వేల విలువ గల,అర్బన్ మండల పరిధిలో 6 లక్షల విలువ గల 16 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు.



## మావోయిస్టు పార్టీ కీలక నేత ఆజాద్ అలియాస్ గోపన్న లొంగుబాటు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



నవంబర్ 14 మావోయిస్టు పార్టీకి సంబంధించి మరో భారీ లొంగుబాటు చోటు చేసుకుంది, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొయ్యాడ సాంబయ్య అలియాస్ ఆజాద్, అలియాస్ గోపన్న, నేతృత్వంలో భారీగా క్యాడర్ లొంగిపోయే అవకాశం కనిపిస్తుంది మావోయిస్టు పార్టీకి చెందిన మరో ఇద్దరు కీలక నేతలు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగి పోనున్నట్టు తెలుస్తున్నది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు జిల్లా మోద్దుల గూడెం గ్రామానికి చెందిన డివిజన్ కమిటీ కార్యదర్శి కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్,అలియాస్ గోపన్న,తోపాటు డివిజన్ కమిటీ సభ్యుడు అప్పాసి నారాయణ అలియాస్ రమేశ్ లొంగి పోనున్నట్టు సమాచారం. వీరితో దాదాపు 90% అగ్రనాయకత్వం జనజీవన స్రవంతిలోకి వచ్చినట్టేనని భావిస్తున్నారు.

# అంగరంగ వైభవంగా గోదావరి హారతి

**- తిరుమల తిరుపతి దేవ స్థానం సంకల్పంతో దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో..**

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధిలి**



గోష్పాద క్షేత్రం వద్ద గోదార మ్మ తల్లికి హారతి కార్యక్రమం అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ ఆర్డీవో రాణి సుస్మిత హాజరయ్యారు. కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో గోవిందా నామ స్మరణతో మార్మోగింది. శుక్రవారం తిరు మల తిరుపతి దేవస్థానం పర్యవేక్షణలో దాస సాహిత్య ప్రాజెక్ట్ పగడాల ఆనంద తీర్థ చార్యులు కమిటీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులతో పవిత్ర మైన గోదావరి మాతకు హారతి కార్యక్రమాన్ని ఎంతో పవిత్రముగా నిర్వహించారు. గోదావరి మాతకు ప్రత్యేక పూజలు హారతి కార్యక్రమాలు జరిగాయి వివిధ సంస్కృతి కార్యక్రమాలు భజన కోలాటం భక్త బృందం సంకీర్తనలు జరిగాయి గోదావరి మాతకు కుంభ పంచ నక్షత్ర కర్పూర నాగ హారతులు ఇచ్చారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు మాట్లాడుతూ కొవ్వూరు గోష్పాద క్షేత్ర ప్రాంతం లో ఉన్న ప్రజలందరూ ఇక్కడ జన్మించడం వారి పూర్వ జన్మ శుక్రతంగా భావిస్తున్నా నన్నా రు. ఇటువంటి ప్రాంతంలో ఒక శాసన సభ్యులుగా ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నానని, గోదావరి పుష్కరాలు గోష్పాద క్షేత్రం నుండే ప్రారంభం కావాలనే విధానం పుస్త కాల్లో చూడడం, పెద్దలు చెప్పగా వినడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి ఉన్న ప్రాముఖ్యతను అనంద తీర్థ స్వామి వారు వివరిం చిన విధానానికి ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. గత 15 సంవ త్సరాలుగా దాస సాహిత్య ప్రాజెక్ట్ వారు పవిత్రమైన కొవ్వూరు గోష్పాద క్షేత్రం వద్ద గోదావరి మాతకు హారతి ఇవ్వడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని అన్నారు. జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన గోదావరి నదిని మనమందరం కాపాడుకోవాలని అన్నారు. పుణ్య కార్యక్రమమైన గోదావరి హారతికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎంత సమయం అయినా భక్తులు హారతిని కనులారా తిలకించడం జరిగింద న్నారు..దాస సాహిత్య ప్రాజెక్ట్ అధికారి పగడాల ఆనంద తీర్థ ఆచార్యులు మాట్లాడుతూ దేశంలో అన్ని నదులు కంటే గోదావరి నది ఎంతో ప్రాము ఖ్యత సంతరించుకుంద న్నారు. దక్షిణ గంగగా పిలవబడే పవిత్ర గోదావరి నదమ్మ తల్లికి తిరుమల తిరుపతి దేవస్థానం వారు అందించే ఆత్మీయ హారతి కార్యక్రమాన్ని దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణం పవిత్ర గోదావరి నది తీరం గోష్పాద క్షేత్రం నందు ఎం తో వైభవోపేతంగా నిర్వహించు కున్నామన్నారు. గోదావరి విశిష్టతను ఈ క్షేత్రానికి ఇంత ప్రాముఖ్యత రావడానికి గల కారణాన్ని ఆయన వివరిస్తూ గౌతమ మహర్షి నడయాడిన నేలాగా ఈ క్షేత్రం ప్రాముఖ్యత చెందిందన్నారు. ఈ సందర్భముగా తొలుత సాంస్కృతిక కార్యక్రమాలు, స్వామివారి భజన బృందంతో గానామృత కార్యక్రమాలు, అనంతరం కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణం తో పాటు గోదారమ్మకు హారతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు గోదావరి నదిలో పడవలపై గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో క్షేత్రాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. వివిధ శాఖల సమన్వయంతో హారతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. హారతి కార్యక్రమానికి ఆర్డీవో రాణి సుస్మిత , అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ బిజెపి జిల్లా అధ్యక్షుడు పీక్కి నాగేంద్ర, నాయకులు పరిమి రాధాకృష్ణ, సూరపనేని చిన్ని, మద్దిపట్ల శివరామకృష్ణ, బి ముత్యాలరావు పిల్లలమర్రి మురళీకృష్ణ, పారిశ్రామిక వేత్త, అవంతి సంస్థల చైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ కూటమి నాయకులు వివిధ శాఖల అధికారులు అధిక భక్తులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు: కొవ్వూరు పట్టణంలో ఆర్టిసి డిపో వద్ద శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎన్ ఎ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఉద్యోగులతో స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు బస్టాండ్ పరిసర ప్రాంతాలను డిపో మేనేజర్ నాయక్ సిబ్బంది కలిసి పరిసరాలను శుభ్రపరిచి పిచ్చి మొక్కలను తొలగించి బస్టాండ్ ఆవరణలో పూల మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిపో ఎన్ వి నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి సిబ్బంది పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యతని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు కొవ్వూరు పట్టణంలో యానాది కాలనీలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముప్పిడి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి హాజరయ్యారు. ముందుగా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత సామాజిక పరిశుభ్రత పాటించాలని ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని మన ఇంటిని ఒంటిని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తినే కాయగూరలు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని యానాది కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తొందర్లోనే అనుమతులు వస్తాయని పట్టణంలో తాగునీరుకి ఇబ్బంది లేకుండా చూడాలని డ్రైనేజీలు చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏ. రామకృష్ణ కౌన్సిలర్ మర్రి రాము స్థానిక ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# గోటి తలంబ్రాల సేకరణ కి శ్రీకారం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



తాళ్లపూడి భద్రాచలం రామయ్య కల్యాణానికి అవసరమయ్యే తలంబ్రాల కు అవసరమైన ధాన్యం సేకరణ ఈ సారి తాళ్లపూడి మండలం రావూరుపాడు రామయ్య భక్తునికి దొరికింది. తన పొలంలో పండించిన పంట నుండి అవసరమైన ధాన్యాన్ని ముందుగా స్వామి వారి కార్యానికి కేటాయించే కార్యక్రమాన్ని రైతు రేకపల్లి సత్య నారాయణ దంపతులు శాస్త్రోక్తంగా ప్రారంభించారు. మలకపల్లి గ్రామనికి చెందిన ముళ్ళపూడి సత్యనారాయణ అనే ప్రసాద్ అనే శ్రీరామ భక్తుడు గత కొన్ని సంవత్సరాలుగా పశ్చిమ (తూర్పు) గోదావరి జిల్లా నుంచి గోటి తో వలిచిన బియ్యాన్ని తలంబ్రాలుగా వాడేందుకు తీసుకు వెళుతున్నా మన్నారు. సిద్ధం చేసిన బియ్యాన్ని ఒక చోటకు చేర్చి ఒక బృందంగా కాలినడకన శ్రీరామ నవమి నాటికి భద్రాచలం చేర్చుతూ తరిస్తున్నారు. 19 మంది తో ప్రారంభమైన కాలినడక నేడు 10 వేల మంది బృందంగా మారిం దన్నారు. గతం లో చిట్యాల పరిసర ప్రాంతాల్లో ధాన్యం సేకరించి రామయ్యా భక్తుల ఇళ్లకు చేర్చారు. అక్కడ మహిళలు వాటిని కేవలం గోటి తో ఓలిచి అన్నిటినీ ఒక చోటకు చేర్చుతారు. ఈ క్రమం లోనే ఈ దఫా ధాన్యం కంకులు సేకరణ రావూరుపాడు గ్రామానికి చెందిన రేకపల్లి సత్యనారాయణ అనే రైతు దంప తులు కి అవకాశం కలిగింది. ఏకాదశి పర్వదినాన్ని ముందుగా పూజలు చేసి కంకులు కోయటం ప్రారంభిం చారు. కత్తులతో కాకుండా భక్తులు మహిళలు సైతం రామ నామాన్ని జపిస్తూ ధాన్యం కంకులు సేకరణకు శ్రీ కారం చుట్టారు. శ్రీ రామ ఆధ్యాత్మిక సేవ సంఘం అద్వ ర్యం లో మూడు జిల్లాలకు చెందిన భక్తులు ఈ కార్యక్రమం లో భాగస్వామ్యులుగా ఉన్నామని అప్పలరాజుగుడెంకి చెందిన భక్తుడు తెలిపారు. మరో భక్తురాలు ముళ్ళపూడి ప్రసాద్ స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం జోరుగా సాగు తుందన్నారు. రైతు సత్తిబాబు దంపతులు ఎంతో ఆనం దం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ముళ్ళపూడి సత్యనారాయణ,జి ప్రసాద్, కరుటూరి అమరావతి, బలుసు ప్రసాద్, రేకపల్లి సత్య నారాయణ, బలుసు సత్యనా రాయణ కొఠారి గోపాల కృష్ణ, అరిగెల సోమరాజు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాలనుతనిఖీ చేసిన ఆర్టీవో రాణి సుస్మిత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు కొవ్వూరు పట్టణం మరియు దొమ్మేరు గ్రామంలోని చౌక ధరల దుకాణాలను శనివారం ఆర్డిఓ రాణి సుస్మిత పరిశీలించారు. రేషన్ పంపిణీ విధానం, రికార్డులు, స్టాక్ వివరాలను ఆమె సమగ్రంగా పరిశీలించారు.మత్స్యకారులకు రేషన్ సరుకులు ఇప్పటికీ పంపిణీ చేయకపోవడంపై ఆర్డిఓ సంబంధిత సిబ్బందిని ప్రశ్నించి వివరణ కోరారు. రేషన్ సరఫరాలో ఆలస్యాలు ఎందుకు జరుగుతున్నాయి, కారణాలు ఏంటి అనే అంశాలపై వివరాలు తెలియజేయాలని ఆమె ఆదేశించారు.రేషన్ పంపిణీకి సంబంధించి కార్డుదారుల నుండి ప్రత్యక్షంగా సమస్యలు, సూచనలు, వివరాలు తెలుసుకున్నారు. ఎవరికైనా ఇబ్బందులు లేకుండా సమయానికి నాణ్యమైన సామాగ్రి అందేలా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ రాణి సుస్మిత సిబ్బందికి సూచించారు.ఈ సందర్భన కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి ఎం సునీత రేషన్ డిపో సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పటాన్ చెరువు వార్తలు

## బస్తీ దర్శన్ లో చురుకుగా పాల్గొన్న కార్పొరేటర్ శ్రీమతి పుష్ప నగేష్





పర్యటనలో అధికారులసమన్వయం తో సమస్యల పరిష్కారం.జీహెచ్ఎంసీ రామ చంద్రపురంలో కార్పొరేటర్ పర్యటన జీహెచ్ఎంసీ బడ్జెట్ ప్లానింగ్ సభ్యురాలుగా సమస్యల పరిష్కారం జీహెచ్ఎంసీ రామ చంద్రపురం కార్పొరేటర్ శ్రీమతి పుష్ప నగేష్ బస్తీ దర్శన్ ప్రోగ్రా ంలో కాలనీ వాసులతో శనివారం చురు కుగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా పుష్పా నగేష్ మాట్లాడుతూ ప్రతి శనివారం బస్తీ దర్శన్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు తెలి పారు. రామచంద్రపురం కాకతీయ నగర్, శ్రీనివాస్ నగర్, మల్లికార్జున నగర్, తదితర కాలనీ వాసులతో బస్తీ దర్శన్ చేసినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో కాలనీలు పర్యటించి బస్తీ వాసులతో సమస్యలను అడిగి తెలుసుకున్నామని అన్నారు. వెంటనే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయి తక్షణమే పరిష్కారం అయ్యేటట్లు చేశా మని అన్నారు. జీహెచ్ఎంసీ బడ్జెట్ ప్లానింగ్ సభ్యురాలుగా ఉండడం వల్ల ఇక్కడి సమస్యలను ప్లానింగ్ సభ్యులకు చెప్పి అధిక నిధులు తెచ్చి పార్కులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, నూతన మటన్ మార్కెట్ సముదాయం, చిల్డ్రన్స్ పార్క్, వీధి దీపాలు, గ్రీనరీ తదితర అంశాలపై దృష్టి పెట్టి జిహెచ్ఎంసి 112 వ డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దే క్రమంలో పెండింగ్ పనులను వేగవంతం చేశామని అన్నారు, బస్తీ, కాలనీవాసులు తమకు సహకరిస్తూ ముందుకు రావడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. జీహెచ్ఎంసీ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమకు తోడ్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. మేయర్ విజయలక్ష్మి పిలుపుమేరకు మొన్న జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చురుకుగా పనిచేసే నవీన్ యాదవ్ గెలుపుకు తమ వంతుగా కృషి చేశామని అన్నారు. అందుబాటులో లేని కాలనీవాసులు, బస్తీ వాసులు తమకు ఏమైనా సమస్యలు ఉంటే కార్యాలయం లోగాని, ఫోనులో నైనా తమను సంప్రదించి కావలసిన పనులను నెరవేర్చుకోవచ్చని అన్నారు. బస్తీ దర్శన్ ప్రోగ్రాంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రతినిధులతో సిఎం చంద్రబాబు బిజీ

**విశాఖపట్టణం,నీలగిరి వార్త ప్రతినిధి**

విశాఖపట్టణంలో రేపు, ఎల్లుండి జరగనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి కీలక వేదికగా మారనుంది. సీఐఐ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి ముందుగా, ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోని ప్రముఖ కంపెనీల చైర్మన్లు, సీఈఓలు, విదేశీ రాయబారులతో భేటీ కానున్నారు. సాయంత్రం వివిధ కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకోనున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించి, ఉపాధి అవకాశాలను సృష్టించే లక్ష్యంతో జరుగుతుంది. విశాఖ ఆర్థిక ప్రాంతంలో పారిశ్రామిక వృద్ధికి ఈ సదస్సు ఊతమిస్తుంది.ఉదయం 10 గంటలకు నోవోటెల్ హెూటల్‌లో ఇండియా-యూరప్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై పారిశ్రామిక ప్రతినిధులతో చర్చిస్తారు. "పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్: ఇండియా-యూరప్ కోఆపరేషన్ ఫర్ సస్టైనబుల్ గ్రోత్" అనే అంశంపై ఈ చర్చలు రాష్ట్రంలో పర్యావరణ హిత పరిశ్రమల అభివృద్ధికి దోహదపడతాయి. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో భేటీలు రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులను పెంచే అవకాశం కల్పిస్తాయి.

# పటాన్ చెరువు వార్తలు

## బీఆర్ఎస్ పార్టీ పునరుజ్జీవనానికి హరీష్ రావుకు ప్రాధాన్యమివ్వాలి

మేధావుల ఫోరం సమావేశంలో ఏకాభిప్రాయం
తెలంగాణ మేధావుల ఫోరం కన్వీనర్ కస్వాశంకరరావు
జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితంపై కేసీఆర్ పెదవివిప్పిప్రక్షాళన చేయాలి
తెలంగాణప్రజలుఉద్యమించిన తీరు దేశచరిత్రలో నిలిచిపోయే అంశం.
ప్రజల్నిఆకర్షించుకునే విశయంలో కేసీఆర్ నూరుశాతం సఫలీకృతం
రెండోసారి ఎన్నికలలో మళ్లీ పట్టం కట్టటంతో అవినీతిభాగోతం మొదలు
కేసీఆర్ తర్వాత పార్టీ శ్రేణుల్లో, అభిమానం ఒక్క హరీష్ రావుకే
తెలంగాణ రాష్టంలో బీజేపీ పార్టీ కి అనుకూల పరిస్థితులు లేవు

**పటాన్ చెరువు ప్రతినిధి నీలగిరివార్త**

తెలంగాణలో ఒకవైపు ఎన్నికలలో వరస ఓటములు, ఇంకోవైపు కెసిఆర్ మౌనంతో పాటు, వయసు,ఆరోగ్య సమస్యలు మూడో వైపు, కేటీఆర్ దుందుడుగు చర్యలు, వేల కోట్ల అవినీతి ఆస్తులు సంపాదన కల్వకుంట్ల కవిత ప్రకంపనలు మొత్తంబీఆర్ఎస్ పార్టీనిఅంపశయ్య మీదకు తీసుకెళ్లింది సంజీవిని తెచ్చి హరీష్ రావుకు ప్రాణం పోస్తే తప్ప బీఆర్ఎస్ పార్టీకి మనుగడ లేదు అన్నది తెలంగాణ సగటు మనిషి నోట వినిపిస్తున్న జై తెలంగాణ నినాదం సార్థకత చెందుతుందని శంకర రావు తెలిపారు.

**తెలంగాణప్రజలుఉద్యమించిన తీరు దేశచరిత్రలో నిలిచిపోయే అంశం.**

తెలంగాణ సమాజం ఎన్నోత్యాగాలు చేసి,వందల మంది ప్రాణాలను ఫణంగా పెట్టి, ఆత్మ బలిదానాలు చేసుకుంటూ, తెలంగాణ సమాజం
ఏకమయి, ముక్తకంఠంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మాకు ముఖ్యం అని వెలిగెత్తి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారథ్యంలో సకల జనులతో, వంట వార్పులతో , మిలీనియం మార్చ్ లతో, బస్సు బందు, రోడ్డు బందు, రైలు బందు, గుడి బందు, బడి బందులతో ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు చూసే విధంగా పోరాటం సల్పి ప్రజాస్వామ్యబద్ధంగా తెలంగాణ ప్రజలు ఉద్యమించిన తీరు దేశ చరిత్ర పుటలలో చిరస్థాయిగా నిలిచిపోయే సజీవసాక్ష్యం అని తెలంగాణ ఉద్యమమని మేధావులఫోరం కన్వీనర్ కస్వాశంకరరావు అభిప్రాయపడ్డారు ఎన్నో ఏళ్లుగా తెలంగాణ ప్రజల బలమైన కోరిక ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అన్న విషయం కేంద్రంలో ఉన్న రెండు బలమైన జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు ఆలోచించి ముందుకొచ్చి ముగ్గురు అమ్మలు సోనియా గాంధీ, సుష్మా స్వరాజ్, మీరాకుమారి లకు బాధ్యతలు అప్పజెప్పి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లును లోక్ సభ,రాజ్యసభలలో ఆమోదింప చేయించడంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యం అయ్యింది.

**ప్రజల్నిఆకర్షించుకునే విశయంలో కేసీఆర్ నూరుశాతం సఫలీకృతం**

అపర ప్రజ్ఞాశీలి, తెలంగాణ భాష, యాస పై సంపూర్తి పట్టుత్వం ఉన్న కేసీఆర్ తెలంగాణ మాండలికంలో తెలంగాణ ప్రజలను తన వాక్చాతుర్యంతో, వాగ్ధాటితో తెలంగాణ ప్రజలను ఆకర్షించుకునే విశయంలో కేసీఆర్ నూరు శాతం సఫలీకృతుడయ్యారు. తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాల తోపాటు మన బతుకమ్మలను, బోనాలను, పీర్ల పండగలతో సహా బొట్టు,కట్టులను కుల వృత్తులను కాపాడుకుందామని,అధిక శాతం ఉన్న బీసీ,ఎస్సీ ఎస్టీ , మైనారిటీల బ్రతుకులలో వెలుగులు వస్తాయని స్వయం పాలనలో మన తెలంగాణ సంస్కృతిని కాపాడుకుందామని ఆత్మగౌరవంతో వెలుగెత్తి బ్రతుకుదాం అని చెప్పడమే కాకుండా తెలంగాణ వస్తే దళితున్ని ముఖ్యమంత్రిని చేసుకుందాం, మూడు ఎకరాల భూమి, ఇంటికి ఒక ఉద్యోగం, బీడు బారిన భూములు పచ్చటి పంట పొలాలతో ఏర్పాటు చేసుకుందాం అన్న మాటలతో సమస్త తెలంగాణ ప్రజలు కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాటలను నమ్మి ప్రత్యేక తెలంగాణ స్వరాష్ట్రంలో జరిగిన మొదటి ఎన్నికలలో తెలంగాణ ప్రజలు అప్పటి టిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టి ఎన్నికలలో కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకొని ముఖ్యమంత్రి గా కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏర్పాటు చేసుకొన్న రోజులవి ఇక్కడే పెద్దమలుపు? కేసీఆర్ ముఖ్యమంత్రి కావడంతో తమ కుటుంబ సభ్యుల వల్లే తెలంగాణ రాష్ట్రం సాధించినట్లు మేమే గుత్తాధిపతులం, మేమే పట్టాదారులం అనే భావన కొచ్చి మొదటి 5 సంవత్సరాలు మిషన్ భగీరథ అంటూ, మిషన్ కాకతీయ అంటూ కాళేశ్వరం ప్రాజెక్టు అంటూ, 24 గంటల కరెంటు అంటూ, రైతు బంధు అంటూ, కేజీ టు పీజీ ఉచిత విద్య అంటూ,భూముల సర్వే అని ధరణి అంటూ, గొర్రెలు,బర్రెలు, చేపలు పంచుతూ, ఒంటరి మహిళ పింఛన్లు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, నూతన రోడ్లు, ప్రభుత్వ భూములను కాపాడుతాం అంటూ మొదటి 5 సంవత్సరాల పాలన కొంత వరకు సత్ఫలితాలనిస్తూ ముందుకు సాగిన కేసీఆర్ పాలన ఉన్న మాట వాస్తవమేనని కస్వా శంకర రావు అభిప్రాయపడ్డారు.

**రెండోసారి ఎన్నికలలో మళ్లీ పట్టం కట్టటంతో అవినీతిభాగోతం మొదలు**

ఐదు సంవత్సరాల కాల వ్యవధి తర్వాత జరిగిన రెండోసారి ఎన్నికలలో మళ్లీ టిఆర్ఎస్ పార్టీకి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కు బ్రహ్మరథం పట్టి ఎన్నికల్లో తిరిగి కెసిఆర్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకున్న తర్వాత అసలు కల్వకుంట్ల కుటుంబ విషయాలు ఒక్కొక్కటిగా బయటకొచ్చిన విషయాలను తెలంగాణ ప్రజలు విస్తు పోయే విధంగా వాళ్ళ అవినీతి భాగోతం బయటపడుతూ వచ్చింది.



ఇంటికి కిరాయిలు కట్టలేని కవిత, అమెరికాలోఉద్యోగం చేసుకొంటున్న కేటీఆర్, కేసీఆర్ షడ్డకుడి కొడుకు సంతోష్ రావు, హరీష్ రావు, బోయినపల్లి వినోద్ రావు, ఇలా వెలమ బంధువుల కులస్తులందరికీ వేల కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించుకోవడం, వేల కోట్ల విలువ చేసే ఫామ్ హౌస్ లను ఏర్పాటు చేసుకోవడం, అమెరికా, దుబాయ్ లాంటి ఇతర దేశాలలో వేల కోట్ల విలువైన కంపెనీలను ఏర్పాటు చేయడం, వందల కోట్ల విల్లాలను ఇతర దేశాలలో కొనడం, కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి బయటకు రావడం, హైదరాబాద్ అభివృద్ధి పేరుతో ఏర్పాటు చేసిన ప్రతి ఫ్లైఓవర్ల వెనుక వేల కోట్ల కమీషన్లు దండుకోవడం, సినీ పరిశ్రమ వారిని బెదిరించి, వారికున్న విలువైన వేల కోట్ల భూములను తక్కువ రేట్లకు తీసుకోవడం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, విశాఖపట్నం, ఉభయగోదావరి జిల్లాలు, రాజమండ్రి, కాకినాడ, కర్నూలు, కడప,అనంతపూర్ తదితర సీమాంధ్ర ప్రాంతాల వారి భూములని సెటిల్మెంట్ చేసుకోవడం, విలువైన ప్రభుత్వ భూములను వేలం వేయడం లాంటి అన్ని విషయాలు తెలివైన తెలంగాణ ప్రజలు తొందరలోనే గుర్తించడం, మీడియా సంస్థలు ఆధారాలతో ప్రజలకు తెలియజేయడం,నిరుద్యోగ యువత ఉద్యోగాలు రాక నిరాశలో ఉండడం, ఉద్యోగాల భర్తీ పేరుతో నోటిఫికేషన్ వేయడం, కోర్టుల పాలు కావడం, బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లు కోట్ల ఆస్తులకు పరిగెత్తడం తెలంగాణ ప్రజలు అనతి కాలంలోనే గుర్తించడం జరిగింది. ముఖ్యంగా కల్వకుంట్ల కవిత ఢిల్లీ చీఫ్ లిక్కర్ కేసులో వేలకోట్ల కమీషన్ లను తీసుకుని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, పంజాబ్ మంత్రులను ఢిల్లీ చీఫ్ లిక్కర్ కేసులో ఇరికించి, వేల కోట్లు దండు కోవడం, కోర్టులు అరెస్టు చేసి ఢిల్లీ తీహర్ జైల్లో ఉంచడం తో తెలంగాణ బతుకమ్మను ఢిల్లీలో కవిత తాకట్టు పెట్టిందని తెలంగాణ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.

**కేసీఆర్ తర్వాత పార్టీ శ్రేణుల్లో, అభిమానం ఒక్క హరీష్ రావుకే**

కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో, కార్యకర్తల్లో అభిమానం ఒక్క హరీష్ రావుకే ఉన్నదని రాజకీయాలను పరిశీలించే మేధావివర్గంఅభిప్రాయం వ్యక్తం చేస్తుండటం హరీష్ రావుకు కలిసి వచ్చే అంశం.కార్యకర్తలను గుర్తుపట్టి, పేర్లు పెట్టి పిలిచే నాయకుడు హరీష్ రావు అని



బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భావిస్తుండటం హరీష్ రావుకు అనుకూల పరిస్థితులు ఉన్నట్లు మేధావివర్గ కన్వీనర్ కస్వాశంకరరావు తెలియజేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అంతా తానే అనే దుందుడుకు స్వభావంతో, మాటలతో హైదరాబాద్ నగర ప్రజలను కేటీఆర్ ఆకర్షించలేక పోవటంతో,ఓటమికి బాధ్యుడు ఐనట్లు ప్రజలు భావిస్తున్నారని, ట్రిబుల్ షూటర్ గా పేరున్న హరీష్ రావుకు జూబ్లీహిల్స్ ఎన్నికల బాధ్యతలు అప్ప చెప్పి ఉంటే ఫలితం మరొక రకంగా ఉండేది అని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు అనుకుంటున్నట్లు కస్వా శంకరరావు తెలిపారు. రెండున్నర ఏళ్ల రేవంత్ రెడ్డి పాలన ప్రభుత్వం పై ప్రజలలో వ్యతిరేకత ఉన్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీని, కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు విశ్వసించలేక పోతున్నారని కారణం10 సంవత్సరాల పాలనలో వాళ్లు చేసిన ఆర్థిక విధ్వంసం తెలంగాణ సమాజాన్ని 70 ఏళ్లు వెనకకు నెట్టివేసినట్లుగా చైతన్యం ఉన్న తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని కస్వా పేర్కొన్నారు

**తెలంగాణ రాష్టంలో బీజేపీ పార్టీ కి అనుకూల పరిస్థితులు లేవు**

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ కి అనుకూల పరిస్థితులు ఎప్పుడూ ఉండవనేది వాస్తవమని కారణం వామపక్ష ప్రభావం అధికంగా ఉండడం, కనపడని మావోయిస్టు శ్రేణులు అధికంగా ఉండడం, కులాలు, మతాల ఆర్ఎస్ఎస్ భావజాలం తెలంగాణలో పనిచేయదని ఇప్పటికైనా బీజెపీ గ్రహిస్తే మంచిదని ఆయన అన్నారు మత కుల ప్రాతిపదకన పని చేయక, ప్రజల సమస్యలపై బిజెపి దృష్టి పెట్టి ప్రజలలో వెళితే బ్రతికి బట్ట కట్టే పరిస్థితులు వస్తాయేమో ఆలోచించాల్సి ఉన్నదని ఇంకా తెలంగాణలో కేసీఆర్ చరిష్మా ఉన్నప్పటికీ ఆయన బయటకు రాక పోవటంలో అంతరార్థమేమిటో? అవగతం కాకపోవటమే జూబ్లీహిల్స్ ఫలితాలలో వచ్చిన ఓటింగ్ సరళిని బట్టి చూస్తే అర్థమవుతుందని ఈ పరిస్తితుల్లో బీఆర్ఎస్ పార్టీ పగ్గాలను హరీష్ రావుకు అప్పజెప్పి, అంపశయనంపై ఉన్న బీఆర్ఎస్ ను బ్రతికించాల్సిన బాధ్యత పెద్దాయన కేసీఆర్ పై ఉన్నదని ప్రజలు అభిప్రాయ పడుతున్నారని మేధావుల ఫోరం సమావేశంలో అభిప్రాయప డుతు న్నారని కన్వీనర్ కస్వా శంకరరావు తెలి యజేశారు

## గండ్లూరి వారి వివాహానికి హాజరైన జంటకు తనగుల వారి దీవెన

టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,డాక్టర్ తనుగుల జితేందర్ రావు
నూతన వధూవరుల్నిఆశీర్వదించిన జితేందర్ రావు కుటుంబసభ్యులు
ఆహ్వానితులువెంకటేశ్వర్రావు శైలజ కు శుభాకాంక్షలుతెల్పిన కనుగుల

**పటాన్ చెర్వు ప్రతినిధి నీలగిరివార్త**

తమ కలల సౌదాలను నిర్మించుకోవాలని ఎన్నో కలలు కన్నా వరుడు సాయి కిషన్ ( కీర్తిశేషులు గండ్లూరి రంగారావు, శ్రీమతి ఉమామహేశ్వరి గార్ల కుమారుడు.) వధువు లక్ష్మి మేఘన (శ్రీ చెరువు మల్లికార్జున శర్మ శ్రీమతి మంజుల గార్ల పుత్రిక) జంట వేద బ్రాహ్మణోత్తముల మంత్రోచ్ఛరణల మధ్య ఏకమై తమ నూతన దాంపత్య జీవితానికి ముఖ్యమైన మూడుముళ్ల బంధానికి నిర్ణయించిన సమయం 2025 నవంబర్ 15 న శనివారం ఉదయం 10 గం,13 నిమిషాలకు ముహూర్తం ఖరారు చేశారు.బ్రహ్మ ముహూర్తాన హైదరాబాద్ నగర పరిధిలో గల జిల్లెలగూడలో హెూటల్ స్వాగత్ గ్రాండ్ కన్వెన్షన్ భాస్కర హాల్లో ఘనంగా జరిగిన వివాహ మహెూత్సవ వేడుకకు టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు బంధుమిత్రులతో ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులకు, ఆహ్వానితులు శ్రీ కన్నంరాజు వెంకటేశ్వరరావు శ్రీమతి శైలజ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## "మున్నూరులు పెద్ద దిక్కును కోల్పోయారు -మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ"

**పటాన్ చెరువు ప్రతినిధి నీలగిరివార్త**

పటాన్ చెరువులో బీసీ సామాజిక వర్గంలో అధికంగా ఉన్న మున్నూరు కాపుల పెద్ద దిక్కు అయిన ఉప్పరి నరసింహులు సార్ ను కోల్పోవడం మున్నూరులకు తీరని నష్టమని మాజీ ఎమ్మెల్యే కే సత్యనారాయణ అన్నారు. అనారోగ్య బారినపడి నరసింహులు చనిపోవడం బాధ కలిగించిందని అన్నారు. మున్నూరుల పెద్దాయన చనిపోయాడని తెలియగానే హుటాహుటిన బయలుదేరి వచ్చి దగ్గర ఉండి సజావుగా అన్ని కార్యక్రమాలు జరిగేటట్టు చూశారు. శవ ఊరేగింపు లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీ నాయకులతో, మంచి సత్సంబంధాలు పెట్టుకుని తమ మున్నూరు కాపుల అభివృద్ధికి ఎన్నో సేవలు చేసిన వ్యక్తి నరసింహులు సారు అని అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న రోజులలో తను కూడా సారు ను కలిసి అవసరమనుకున్న సలహాలు తీసుకునే వాడినని మాజీ ఎమ్మెల్యే అన్నారు. పటాన్ చెరువు పట్టణంలో మున్నూరు లు అధికంగా ఉన్న సామాజిక వర్గం అని అన్నారు. మున్నూరులలో అత్యధికులు విద్యావంతులు ఉండడం, వివిధ రంగాలలో మున్నూరు కాపులు రాణిస్తుండడం హర్షించ దగ్గ విషయమని అన్నారు. "శ్రమశక్తి "అవార్డు గ్రహీత బిరుదు పొందిన నర్ర బిక్షపతి కార్మిక నాయకుడిగా, ఉప్పరి రమేష్ "మనం దిన పత్రిక" అధినేతగా, కాసాల సుధాకర్ సీనియర్ జర్నలిస్టుగా, ఎంపీ రఘునందన్ రావుకు కు అనుంగా మిత్రుడుగా, రాము, ప్రేము లు జర్నలిస్టుగా సేవలు చేస్తున్నారని అన్నారు. మైత్రి క్రికెట్ క్లబ్ లో సీనియర్ క్రికెట్ క్రీడాకారుడిగా కాసాల యాదయ్య గుర్తింపు తెచ్చుకున్న క్రికెట్ క్రీడాకారుడని అన్నారు. అమీన్పూర్ బీరంగూడ లో అతి చిన్న వయసులోనే బ్యాడ్మింటన్ కోర్టును ఏర్పాటు చేసి, కోచ్ గా ఉంటూ ఎంతోమంది బ్యాడ్మింటన్ క్రీడాకారులను తయారు చేస్తున్న నర్ర వీరేశం లాంటి వాళు మున్నూరు కాపులు కావడం, పటాన్ చెరువు కు పేరు తెస్తుండడం గర్వించ దగ్గ విషయమని అన్నారు. వీరందరికీ నరసింహులు సార్ సూచనలు, సలహాలు ఎంతగానో పని చేసి ఉంటాయని అన్నారు. మున్నూరులు పెద్ద దిక్కును కోల్పోవడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే కే సత్యనారాయణ అన్నారు. అనారోగ్యంతో చనిపోయిన ఉప్పరి నరసింహులు పుత్రులు అయిన ఉప్పరి రవి, ఉప్పరి కృష్ణ, ఉప్పరి రమేష్ లను ఓదార్చి నేను ఉన్నాను అనే భరోసా ఇచ్చారు.





## జాతీయ రహదారి విస్తరణ పనుల నత్తనడకపైఎమ్మెల్యే గూడెం గుస్సా!

శుక్రవారం పటాన్ చెరువు క్యాంప్ ఆఫీసులో సమీక్షా సమావేశం
జాతీయహదారుల అధికారులపై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆగ్రహం
రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశం

**నీలగిరివార్త ప్రతినిధిపటాన్ చెరువు**

సంగారెడ్డి నుంచి మదీనాగూడ వరకు జాతీయ రహదారి 165 ఆరు లైన్ల రోడ్డు విస్తరణ పనులు నత్త నడకగా నడుస్తున్నాయంటూ పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జాతీయ రహదారి అధికారు లపై ఆగ్రహం చెందారు. శుక్రవారం పటాన్ చెరువు క్యాంప్ ఆఫీసులో జాతీయ రహదారుల అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఉద్యోగ రీత్యా, వ్యాపార రీత్యా పూనా, ముంబై, జహీరాబాద్, సదాశివపేట సంగారెడ్డి, జోగిపేట్ తదితర దూరప్రాంతాల నుంచి హైదరాబాద్ కు వచ్చే ప్రజలకు ట్రాఫిక్ సమస్యలతో అసౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. సంగారెడ్డి, పటాన్ చెరువు, రుద్రారం ( ఐఐటి) ఇస్నాపూర్, ముత్తంగి చుట్టూ ఉన్న ఇంజనీరింగ్ కాలేజీ ల మరియు మెడికల్ కాలేజీలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతుండడంతో సకాలంలో కాలేజీలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రతినిత్యం జాతీయ రహదారి మార్గంలో వ్యవసాయ క్షేత్రాలలో పండించిన కూరగాయలను హైదరాబాదుకు చేరవేసే రైతులకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా రుద్రారం గణేష్ గడ్డ నుంచి లింగంపల్లి



చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.అధికారుల పనుల అలసత్వం వల్ల ప్రజలతో ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఇంకా అధికారులను ఉపేక్షించేది లేదని అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో వెంటనే అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను నిలదీశారు, అతి త్వరలో పటాన్ చెరువు నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులపై కలెక్టర్ ను కలవనున్నానని అన్నారు. అశోక్ నగర్, బీరంగూడ, రామచంద్రపురం, పటాన్ చెరువు, ముత్తంగి, ఇస్నాపూర్ ప్రాంతాల పరిధిలోని ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలను అందరితో చర్చించిన తర్వాతనే నిర్మాణ పనులు మొదలు పెట్టాలని అన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో జాతీయ రహదారుల డి ఈ, రామకృష్ణ, నిర్మాణ సంస్థల ప్రతినిధులు శాస్త్రి, రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## 60 లక్షలతో రోడ్డు పనులు ప్రారంభం ఇంద్రేశం మాజీసర్పంచ్ బండి శంకర్

భారీ వర్షాలకు ప్రధాన రోడ్డు పూర్తిగా గుంతలమయంస్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఆదేశాలతో
నిధుల మంజూరు ఓఆర్ఆర్ రోడ్డునుంచిఇంద్రేశం మీదు గా బేగంపేట వరకు ప్రధాన రోడ్డు

**నీలగిరివార్త ప్రతినిధి పటాన్ చెరువు**

ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డు నుంచి ఇంద్రేశం మీదుగా బేగంపేట వరకు ప్రధాన రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని ఇంద్రేశం మాజీ సర్పంచ్ బండి హరిశంకర్ అన్నారు. భారీ వర్షాలకు ప్రధాన రోడ్డు పూర్తిగా గుంతల మయం కావడంతో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఆదేశాలతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి రోడ్డు మరమ్మత్తులకై 60 లక్షలు మంజూరు చేయించారని అన్నారు. వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించామని అన్నారు. నూతనంగా ఇంద్రేశం మున్సిపాలిటీ కావడం వలన అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని అన్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు, గ్రీనరీ ల విషయాలు మునిసిపల్ కమిషనర్ తో చర్చిస్తున్నామని అన్నారు. వచ్చే కొద్ది రోజుల్లోనే ట్రాఫిక్ సమస్యలు దూరం కానున్నాయని అన్నారు. మేధావుల ఫోరం సభ్యులు హైకోర్టు న్యాయవాది కిషన్ మామిళ్ళ తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తూ వారి సూచనలు, సలహాలు తీసుకుంటున్నామని అన్నారు. రామేశ్వరం బండ సర్పంచ్ గా సేవలందించిన అనంతరెడ్డి ఎమ్మెల్యే కు అనుంగా మిత్రుడని అన్నారు. కాలనీల అభివృద్ధి విషయంలో అనంతరెడ్డి తో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామని అన్నారు. రోడ్డు మరమ్మత్తుల కై 60 లక్షల నిధులు రప్పించడంలో రామేశ్వరం బండ మాజీ సర్పంచ్ అనంతరెడ్డి కృషి ఎంతగానో ఉన్నదని అన్నారు. గతంలో ఇంద్రేశం సర్పంచిగా పనిచేసిన తనకు ప్రాంత కాలనీలలో ఉన్న సమస్యల విషయంలో సంపూర్తి అవగాహన ఉన్నదని అన్నారు.




# ఐబొమ్మ నిర్వాహకుడు అరెస్ట్..

టాలీవుడ్ నిర్మాతలకి కొన్నాళ్లుగా చుక్కలు చూపిస్తున్న వెబ్‌సైట్ ఐబొమ్మ. ముఖ్యంగా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని విచ్చలవిడిగా ఆన్‌లైన్‌లో తమ వెబ్‌సైట్‌లో పెట్టేస్తుంది ఐబొమ్మ. ఎన్నిసార్లు నిర్మాతలు దీనిపై ఫిర్యాదు చేసినా ఇప్పటివరకూ ఐబొమ్మ కీలక నిర్వాహకుల్ని మాత్రం పోలీసులు పట్టుకోలేకపోయారు. అయితే తాజాగా ఈ కేసులో బిగ్గెస్ట్ బ్రేక్ వచ్చింది. ఐబొమ్మ కీలక నిర్వాహకులు ఇమ్మడి రవిని తాజాగా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దమ్ముంటే పట్టుకోరా షెకావత్.. పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్".. అనే డైలాగ్ పుష్ప 2లో ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. అయితే ఇదే రేంజ్‌లో తెలంగాణ పోలీసులకి గతంలో ఐబొమ్మ వార్నింగ్ ఇచ్చింది. మమ్మల్ని పట్టుకోవాలని చూస్తే మా దగ్గరున్న ఎంతోమంది సమాచారాన్ని లీక్ చేస్తామంటూ పోలీసులకే ఓపెన్ వార్నింగ్ ఇచ్చారు ఐబొమ్మ నిర్వాహకులు. అయితే ఈ వార్నింగ్‌ని అంతే సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ పోలీసులు అప్పటి నుంచి ఐబొమ్మ నిర్వాహకుల్ని పట్టుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తానికి ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. కూకట్‌పల్లిలో అతడ్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కరేబియన్ దీవుల్లో ఉంటూ ఐబొమ్మ వెబ్‌సైట్‌ని నిర్వహిస్తున్న రవి.. నిన్న ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పక్కా స్కెచ్‌తో రవిని అరెస్ట్ చేశారు. ఐబొమ్మ వెబ్‌సైట్ ద్వారా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని రవి ఆన్‌లైన్‌లో పెడుతున్నాడు. రవి తన భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. ఇక రవి అకౌంట్‌లో ఉన్న రూ.3 కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారట. తెలుగు సినీ నిర్మాతల ఫిర్యాదుతోనే ఈ అరెస్ట్ జరిగింది. దమ్ముంటే పట్టుకోవాలంటూ గతంలో పోలీసులకి కూడా రవి సవాల్ చేశాడు. ప్రస్తుతం సర్వర్లలో ఉన్న పైరసి కంటెంట్‌ని పోలీసులు చెక్ చేస్తున్నారు. గతంలో తమ వెబ్‌సైట్ ద్వారా పోలీసులకి ఐబొమ్మ నిర్వాహకులు వార్నింగ్ ఇచ్చారు. "సినీ ఇండస్ట్రీలో కొంతమంది మాపై పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ మేం ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజులు, సబ్‌స్క్రిప్షన్లు వసూలు చేయడం లేదు. మా సైట్లో అన్ని సినిమాలు ఉచితంగానే చూడొచ్చు. హీరోలకు వందల కోట్ల రూపాయలు రెమ్యునరేషన్లు ఇస్తున్నారు. విలాసవంతమైన ట్రిప్పులు నిర్వహించి వాటి భారాన్ని సామన్యులపై వేస్తారా.

# బలవంతంగా సీన్స్ చేయించారు



టాలీవుడ్ నటి చాందిని చౌదరి కెరీర్ ప్రారంభంలో ఒక సినిమా యూనిట్ తనపై ఇంటిమేట్ సీన్ చేయాలని బలవంతం చేసిన అనుభవాన్ని బయట పెట్టింది. కథ చెప్పేటప్పుడు కిస్ సీన్ చెప్పలేదని, షూటింగ్‌కు వెళ్లాక ఒక్కసారిగా ఒత్తిడి తెచ్చారని ఆమె తెలిపింది. 'అర్జున్ రెడ్డి' హిట్ కావడంతో అలాంటి సీన్ పెడితే సినిమాకు హైప్ వస్తుందని టీమ్ చెప్పిందట. చేయకపోతే అన్‌ప్రొఫెషనల్‌గా భావిస్తారనే భయం కూడా పెట్టారట. అదృష్టంగా హీరో ఆ సీన్ చేయనని ముందే చెప్పడంతో తనకు రిలీఫ్ దొరికిందని చెప్పింది. నటి కన్సెంట్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని నెటిజన్లు ఆమెకు మద్దతు ఇస్తున్నారు. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమ్ తెచ్చుకుని సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అచ్చ తెలుగు అమ్మాయి చాందినీ చౌదరి. 2013లో వచ్చిన 'మధురం' షార్ట్ ఫిల్మ్‌లో ఆమె నటన చూసిన ముళ్లపూడి వరా, కె.రాఘవేంద్రరావు 'కుందనపు బొమ్మ' అనే మూవీలో అవకావమిచ్చారు. కొన్ని కారణాల వల్ల ఆ సినిమా ఆలస్యమై 2015 జనవరిలో ప్రారంభమైంది. దీంతో అదే ఏడాది 'కేటుగాడు' చిత్రంతో టాలీవుడ్‌కి హీరోయిన్‌గా పరిచయమైంది. అంతకుముందు ఆమె లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాల్లో చిన్న పాత్రలు పోషించింది. ఆ తరువాత బ్రహ్మోత్సవం, శమంతకమణి సినిమాల్లో కూడా నటించింది. 2020లో సుహాస్ సరసన 'కలర్ ఫోటో' సినిమాలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సమ్మతమే, గామి, మ్యూజిక్ షాప్ మూర్తి, యేవమ్, డాకు మహారాజ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించింది. తాజాగా 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

# ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో నటించనున్న ప్రభాస్



ప్యాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సినిమా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంతు చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్ఆర్ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్ తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది.



# రాజమౌళి ఇవ్వబోయే సర్ప్రైజు ఇవ్వ నున్నడా?

ఇంకొన్ని గంటల్లో ఇండియాస్ బిగ్గెస్ట్, మోస్ట్ అవైటెడ్ మూవీకి సంబధించిన తొలి ప్రమోషనల్ ఈవెంట్ జరగబోతోంది. రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు నటిస్తున్న సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను రామోజీ ఫిలిం సిటీలో లాంచ్ చేయబోతున్నారు. ఐతే ఇందులో టైటిల్, ఫస్ట్ లుక్, గ్లింప్స్ లాంచ్ చేస్తారు అన్నది మీడియా అంచనా మాత్రమే. ఈ ఈవెంట్లో పంచుకోబోయే విశేషాలు ఏంటి అన్నది స్పష్టంగా టీం నుంచి ఏ సమాచారం లేదు. గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ అంటున్నారు తప్ప.. ఇందులో ఏం లాంచ్ చేయబోతున్నారు.. ఈవెంట్‌కు సంబంధించిన పూర్తి విశేషాలు ఏంటి అన్నది చెప్పడం లేదు. నేరుగా ఈవెంట్లోనే ప్రేక్షకులకు పెద్ద సర్ప్రైజ్ ఇవ్వబోతున్నారనే చర్చ జరుగుతోంది. మామూలుగా తన కొత్త సినిమా మొదలయ్యేటపుడు ప్రెస్ మీట్ పెట్టి విశేషాలను పంచుకోవడం రాజమౌళికి అలవాటు. కానీ మహేష్ సినిమా విషయంలో మాత్రం అలా చేయలేదు. సైలెంటుగా షూట్ మొదలుపెట్టేశాడు. కొన్ని నెలల పాటు దేశ విదేశాల్లో చిత్రీకరణ జరిపారు. ఏ వేదిక మీదా సినిమా గురించి విశేషాలు పంచుకోలేదు. ఇప్పుడు ఈ భారీ ఈవెంట్ ద్వారా స్పెషల్ కంటెంట్ రిలీజ్ చేయడానికి రెడీ అయ్యారు.



# 'గ్లోబ్ ట్రోటర్' ఈవెంట్ కోసం 6817 కి.మీ ప్రయాణం



రాజమౌళి మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 29 మూవీ గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌పై ప్రపంచవ్యాప్తంగా హైప్ నెలకొంది. ఈవెంట్ కోసం ఆస్ట్రేలియాలోని పెర్త్‌కు చెందిన అభిమాని సునీల్ ఆవుల ఏకంగా 6817 కిలోమీటర్లు దాటి హైదరాబాద్ చేరుకోవడం సంచలనం సృష్టించింది. 12 గంటల విమాన ప్రయాణం చేసి రామోజీ ఫిల్మ్ సిటీలోని ఈవెంట్‌కు చేరుకున్న అతన్ని నెటిజన్లు అభినందిస్తున్నారు. కార్తికేయ కూడా "ఒక్క తెలుగోడు మాత్రమే ఫీల్ అయ్యే ఎమోషన్" అంటూ స్పందించాడు. టాలీవుడ్ మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆడియెన్స్ దృష్టి ఇప్పుడు ఒక్క చోటే ఉంది. అదే గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్. రాజమౌళి మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 29 (వర్కింగ్ టైటిల్) సినిమా కారణంగా ఈవెంట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. బాహుబలి, ఆర్ఆర్ఆర్‌తో గ్లోబల్ మార్కెట్‌లో దుమ్ముదులిపిన రాజమౌళి ఈసారి మహేశ్‌తో కలిసి హాలీవుడ్ రేంజ్‌లో సినిమా చేస్తున్నాడన్న టాక్ నెట్టింట మార్మోగుతోంది. ఈరోజు రామోజీ ఫిల్మ్ సిటీలో సాయంత్రం జరగనున్న ఈవెంట్‌లో టైటిల్, స్పెషల్ విజువల్స్, మహేశ్ లుక్ రిలీజ్ కానుండటంతో అభిమానుల్లో భారీ ఎక్సైట్మెంట్ కనిపిస్తోంది. ఈ ఈవెంట్ కోసం అభిమానులు ఎంతగా ఎదురుచూస్తున్నారో చెప్పడానికి ఒక ఉదాహరణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆస్ట్రేలియాలోని పెర్త్ నగరంలో ఉండే సునీల్ ఆవుల అనే మహేశ్ అభిమాని ఏకంగా 6817 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ చేరుకున్నాడు.